

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్ళపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755



సర్వదర్శన క్యూలైన్ వద్ద నెమలి

తిరుమలలోని సర్వదర్శన క్యూలైన్‌లో ఉన్న భక్తులను అడవిలోంచి వచ్చిన ఒక నెమలి అలరించింది. శేషాచలం అడవుల్లో నుంచి నెమళ్లు జనసంచారంలోకి రావడం అరుదు. మంగళవారం ఉదయం కృష్ణతేజ విశ్రాంతి భవనానికి సమీపంలోని రింగురోడ్డులో సర్వదర్శన క్యూలైన్ల వద్దకు నెమలి వచ్చి చాలా సేపు తిరుగులాడింది. అక్కడి సిబ్బంది, వాహనాల్లోని వారూ దానిని తమ మొబైల్‌లో ఫొటోలు తీశారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

అభివృద్ధే అజెండా!



చంద్రబాబు పుట్టి పెరిగిన తావు.. మంచి చెడుల తేడా తెలిసిన రైతులున్న ప్రాంతం.. హేమాహేమీలు ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం.. సంక్లిష్ట రాజకీయాలకు నెలవు.. చంద్రగిరి నియోజకవర్గం నుంచి శాసనసభకు ప్రాతినిధ్యం వహించడం అంటే.. నిత్యం గాల్లో తాడుమీద నడక వంటిదే! ఆ సాహస ప్రయాణాన్ని సవాలుగా స్వీకరించారు పులివర్తి వెంకటమణి ప్రసాద్ అలియాస్ పులివర్తి నాని. ఏడాది పొడవునా ఇంటింటికీ తాయిలాలు పంచి జనాదరణకు ప్రయత్నించిన చెవిరెడ్డి భాస్కరరెడ్డిపై 2024లో సంచలన విజయం సాధించారు. సై సవాల్ అనే దూకుడు స్వభావం.. అండగా ఉక్కు కొండలా నిలిచే భార్య సుధారెడ్డి సహకారం.. అభివృద్ధితోనే జనాన్ని గెలుచుకోగలమన్న ఆత్మవిశ్వాసం.. పిలిస్తే పలికే నాయకుడిగా జనంలో పేరు తెచ్చుకున్న పులివర్తి నాని తొలి ఏడాదిలో నియోజకవర్గంలో చేసిన పనులేమిటి? ఇచ్చిన హామీల అమలు స్థితిగతులేమిటి? చేయాలనుకున్న పనుల పరిస్థితి ఏమిటి.. ఈ అంశాలపై ఆంధ్రజ్యోతితో సంభాషణలో ఆయన చెప్పిన సంగతులు ఇవి...

...8వ పేజీలో

• సిలికా కోసం నిబంధనల

'దారి' తప్పారు!

ఆ మైన్ యజమాని చక్రం తిప్పారు. సిలికా తరలింపునకు ప్రభుత్వ భూముల్లో అక్రమంగా గ్రావెల్‌తో రోడ్డు వేస్తున్నారు. తాను లీజుకు తీసుకున్న మైన్ నుంచి సిలికా తరలించడంతో పాటు.. ఈ దారి పక్కనే ఉన్న ప్రభుత్వ భూముల్లో సిలికాను సొంతం చేసుకునే వ్యూహమూ దీని వెనుక దాగుందన్న ప్రచారం జరుగుతోంది. మొదట్లో నిబంధనల పేరిట అడ్డుకున్న అధికారులు.. వారం రోజులుగా రోడ్డు వేస్తుంటే పట్టించుకోకుండా ఉండటం పలు ఆరోపణలకు తావిస్తోంది.

- కోట, ఆంధ్రజ్యోతి



ప్రభుత్వ భూమిలో వేసిన రోడ్డు

- ప్రభుత్వ భూముల్లో అక్రమంగా రోడ్డు
- గతంలో అడ్డుకుని.. ఇప్పుడు పట్టించుకోని అధికారులు
- చక్రం తిప్పిన సిలికా మైనింగ్ యజమాని

ఆ దారికి ఎలాంటి అనుమతుల్లేవు

కర్లపూడిలోని సిలికా భూములకు దారికి సంబంధించి ఎలాంటి అనుమతుల్లేవు. అక్రమ మార్గంలో పనులు జరుగుతుంటే తక్షణ చర్యలు చేపడతాం. దీనిపై తక్షణ విచారణ జరిపి బాధ్యులను శిక్షిస్తాం.

- జయజయరావు, కోట తహసీల్దారు

కోట మండలం కర్లపూడి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 108లోని 8.5 ఎకరాల్లో.. గూడూరు ప్రాంతానికి చెందిన ఒకరికి సిలికా మైనింగ్‌కు అనుమతులున్నాయి. ఈ మైనింగ్‌కు కొన్ని మీటర్ల దూరంలోనే సర్వే నెంబరు 107లో 167 ఎకరాల ప్రభుత్వ భూములున్నాయి. వీటిల్లో కొంతమంది గిరిజనులు నివాసం ఉండగా, మిగతా భూములు ఖాళీగా ఉన్నాయి. ఆ భూముల్లోనూ సిలికా ఖనిజ సంపద ఉంది. కాగా, గూడూరు ప్రాంతానికి చెందిన వ్యక్తి.. తన మైన్ నుంచి సిలికా తరలించాలంటే దారి లేదు. పోనీ సిలికా యజమానుల సిండికేట్‌లో కలుద్దామంటే.. వాళ్లూ దారి సమస్యనే ప్రస్తావించినట్లు తెలిసింది.దీనికి ఏకైక పరిష్కారం.. ప్రభుత్వ భూముల్లో రోడ్డు వేయడమే. దీంతో ఆ ప్రభుత్వ భూముల్లో రోడ్డు వేయడానికి ఆ యజమాని ప్రయత్నించగా రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు అడ్డుకున్నారు. దీంతో తన ప్రయత్నాలు ఆపేశారు. ఆ తర్వాత ఆయన కర్లపూడిలోని కొందరు దళిత,గిరిజనులను తనవైపు తిప్పుకొన్నారు. స్థానిక నాయకుల్లో కొందరితోను, అధికారులతోనూ మాట్లాడుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తమ్మీద ఆ రోడ్డు కోసం భారీగా ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఆ దారితో పాటు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలోని సిలికానూ అనధికారికంగా తవ్వి తరలించే వ్యూహంతోనూ సిండికేట్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కాగా, వారంరోజులుగా ప్రభుత్వ భూముల్లో రోడ్డు వేస్తున్నా ఏ శాఖ అధికారులూ పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ రోడ్డు కోసం సహజసిద్దంగా ఏర్పడి కర్లపూడి.. చిల్లకూరు మండలంలోని వేళ్లపాళెం,కాకువారిపాళెం చెరువుల్లోకి నీటి సరఫరా అయ్యే సొనకాలువలనూ పూడ్చివేస్తున్నారు. దీని వల్ల ఆయా చెరువుల పరిధిలోని తమ ఆయకట్టుకు సాగునీరు అందకుండా పోతుందంటూ రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.



దారి కోసం సొనకాలువను పూడ్చి వేశారిలా..

వేడుకగా అమ్మవారి ఆలయ శుద్ధి

• 5 నుంచి పవిత్రోత్సవాలు

తిరుచానూరు, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో ఈ నెల 5 నుంచి పవిత్రోత్సవాలు జరగనున్న నేపథ్యంలో మంగళవారం కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం (ఆలయ శుద్ధి) నిర్వహించారు. ఆలయ గోడలు, పైకప్పు, పూజాసామగ్రిని నీటితో శుద్ధి చేశారు. అనంతరం అమ్మవారిని అలంకరించి భక్తులకు సర్వదర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఆర్జిత సేవలను రద్దు చేశారు. ఈ నెల 4న అంకురార్పణ.. 5 నుంచి 7వ తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. పవిత్రోత్సవాల్లో ఉదయం బ్రేక్ దర్శనం, ఆర్జితసేవలు రద్దు చేశారు. పవిత్రోత్సవాలను పురస్కరించుకుని ఓ దాత పరదాలను కానుకగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీందర్‌నాథ్, సూపరింటెండెంట్ రమేష్, అర్చకులు బాబుస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, చలపతి, సుబ్బరాయుడు, సుభాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.



ధ్వజస్తంభాన్ని శుద్ధి చేస్తున్న డిప్యూటీ ఈవో హరీందర్‌నాథ్ తదితరులు

CTBTA DATE 03-09-2025
TODAY'S LIVE BIRDS & CHICKEN PRICES
CHITTOOR TIRUPATI BROILER TRADERS ASSOCIATION

టుడే సప్లై రేట్	111/-	డ్రెస్డ్ స్కిన్‌తో	205/-
రిటైల్ లైవ్ బర్డ్	135/-	స్కిన్‌లెస్	230/-

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయబడినది

తిరుమల తిరుపతి దేవస్థానములు :: తిరుపతి

టెండరు ప్రకటన

Roc.No. TTD-28021(31)/17/2025-SVCO SEC తేది:01.09.2025

01 (ఒక) సంవత్సరం కాలం కొరకు తిరుపతి, తిరుమల & తిరుచానూరు వద్ద 7 (ఏడు) తితిదే క్యాంటీన్లు/అన్నప్రసాదం యూనిట్లకు తాజా కూరగాయలను సరఫరా చేయడానికి తిరుపతి మరియు చిత్తూరు జిల్లాల్లోని నమోదిత రైతుల అసోసియేషన్ నుంచి సీలు టెండర్లు కోరుచున్నారు. టెండరు డాక్యుమెంట్ కొరకు వెబ్‌సైట్ www.tirumala.org లోకి లాగిన్ అవ్వగలరు మరియు 03-09-2025 నుండి 17-09-2025న మ 12.00 గం.ల వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. **టెండరు దాఖలుకు ఆఖరి తేది:** 17-09-2025న మ.03.00 గం. వరకు. తదుపరి వివరాలకు ఫోన్ నం. **7330766673 / 9494652729**ను సంప్రదించగలరు.

TTD-40021/10/2025-PRO SEC (Adv.No.199) Dt.:02.09.2025 కార్యనిర్వహణాధికారి

రౌడీషీటర్లు ఏం చేస్తున్నారు?

• డీజీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు • స్టేషన్ల వారీగా వివరాల సేకరణ

తిరుపతి(నేరవిభాగం), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): పోలీసు స్టేషన్ల వారీగా రౌడీషీటర్లు ఎంత మంది ఉన్నారు? ఇంకా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారా? శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారా? నాయకులతో అంటకాగుతూ సెటిల్మెంట్లు చేస్తున్నారా? ఈ దిశగా పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. నెల్లూరు జైలులో ఉంటూ శ్రీకాంత్ సెటిల్మెంట్లు చేయడం.. లేడీ డాన్ అరుణ ఘటన నేపథ్యంలో పోలీసులు జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపేలా చర్యలు చేపడుతున్నారు. మళ్లీ మళ్లీ నేరాలు చేస్తున్న రౌడీషీటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ తాజాగా డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఆదేశాలివ్వడంతో పోలీసు అధికారులు స్పందించారు. కాగా, ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు జిల్లాలో దాదాపు 860 మంది రౌడీషీటర్లు ఉన్నట్లు తెలిసింది. వీరిలో 150 నుంచి 200 మంది యాక్టివ్‌గా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. వీరంతా ఎక్కడెక్కడ తిరుగుతున్నారు? రాజకీయ నాయకుల కనుసన్నల్లో మెదులుతున్న వారెందరనే కోణాల్లో పోలీసులు విచారిస్తున్నారు. గత ఏడాది కాలంలో రౌడీషీటర్లు ఎక్కడైనా మళ్లీ హత్యలు, హత్యాయత్నాలు, ఇతర గ్రేవ్ నేరాల్లో పాల్గొన్నారా అనేది పరిశీలిస్తున్నారు. పాత రికార్డులు తిరగతోడుతున్నారు. గతంలో రౌడీషీటర్లుగా నమోదైన వారి జాబితా బయటకు తీస్తున్నారు. గతంలో ప్రతి వారం స్టేషన్లకు రౌడీషీటర్లను పిలిపించుకుని కౌన్సిలింగ్ ఇచ్చి పంపేవారు. స్టేషన్ల వారీగా టాప్-10 లో ఉన్న షీటర్లను గుర్తించి పాత కేసుల్లో పాత్ర ఉన్న వారిని, వారం, వారం గైర్హాజరైన వారిని ఎంపిక చేస్తున్నారు. మొత్తంగా నేర చరిత్ర ఉన్న వారిని జైలుకు పంపడానికి సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో గత వైసీపీ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలతోనూ రౌడీషీట్లు ఓపెన్ చేశారు. ఈ అంశాన్నీ పరిగణనలోకి తీసుకుంటున్నట్లు సమాచారం.

785 మంది నేరస్థుల వేలి ముద్రల సేకరణ

జిల్లా వ్యాప్తంగా నెల రోజుల వ్యవధిలో దాదాపు 785 మంది నేరస్థుల వేలిముద్రలు సేకరించారు. ఈ మేరకు ఆగస్టు నెల నేర సమీక్ష గణాంకాలను మంగళవారం ఎస్పీ హర్షవర్ధన రాజు మీడియాకు విడుదల చేశారు. 'రాత్రి పూట రోడ్లపై తిరుగుతున్న 1260 మంది అనుమానితులకు కౌన్సెలింగ్ ఇచ్చాం. 785 మంది వేలిముద్రలు తీసుకున్నాం. 65.600 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని పలువురిపై కేసులు పెట్టాం. 791 మంది రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చాం. బహిరంగంగా మద్యం తాగుతున్న 1209 మందిపై కేసులు నమోదు చేశాం. 2185 సమస్యాత్మక వార్డులు, గ్రామాలను డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు సందర్శించి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. డ్రోన్ల ద్వారా 127 ఆపరేషన్లు చేశాం. గ్రామాల్లో పల్లెనిద్ర చేయగా.. 463 హోంస్టేలు తనిఖీలు చేసి కొన్నింటిపై కేసులు పెట్టాం. కార్డన్‌సెర్చ్ నిర్వహించి, 60 వాహనాలు సీజ్ చేశాం' అని ఆ ప్రకటనలో ఎస్పీ వివరించారు. చట్టాలను అతిక్రమించే వారిని ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

పద్మావతి వర్సిటీలో పలు కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ నిర్వహించే వివిధ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి పీజీ కామర్స్, తెలుగు, మ్యూజిక్ కోర్సుల్లో ప్రవేశానికి మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చివరి గడువు ఈ నెల 30వ తేదీగా నిర్ణయించారు. సమగ్ర సమాచారం కోసం.. ఎస్పీఎంవీవీ.. వెబ్‌సైట్‌లో కానీ, 8121787415 నెంబరులో కానీ సంప్రదించవచ్చని వర్సిటీ పీఆర్వో డాక్టర్ ఎన్.శ్రీరజని తెలిపారు.

ముక్కంటి ఆలయం వద్ద భక్తుడికి గుండెపోటు

- అంబులెన్సు ఉన్నా అందుబాటులో లేని డ్రైవర్లు
- కుటుంబీకుల ఆర్తనాదాలు విని బాధితుడిని తీసుకెళ్లిన పోటు అర్చకుడు
- అప్పటికే మృతిచెందినట్లు వైద్యుల నిర్ధారణ



నరసింహారావు

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ముక్కంటి దర్శనార్థం విచ్చేసిన నరసింహారావు (60) గుండెపోటుతో మృతి చెందారు. కడపకు చెందిన ఈయన కుటుంబ సమేతంగా మంగళవారం రాత్రి శ్రీకాళహస్తీశ్వరాలయం చేరుకున్నారు. అద్దె గది కోసం ఆలయ నాలుగో ప్రవేశ మార్గం వద్ద ఉన్న సీఆర్వో కేంద్రానికి కుటుంబ సభ్యులు వెళ్లారు. సీఆర్వో కార్యాలయం వెలుపల నిలబడి ఉన్న నరసింహారావు ఉన్నట్టుండి కుప్పకూలారు. అంబులెన్సు నిలిపి ఉంచే పరిపాలనా భవనానికి సమీపంలో భక్తుడు గుండెపోటుకు గురయ్యారు. ఆ సమయంలో ఒక్క డ్రైవరూ అందుబాటులో లేరు. మరోవైపు బాధితుడి కుటుంబీకులు ఆర్తనాదాలు పెట్టారు. ఆ సమయంలో ముక్కంటి ఆలయ నైవేద్యం తయారీ పోటులో పనిచేసే అర్చకుడు రాజీశర్మ అటుగా వెళుతూ స్పందించారు. నరసింహారావును ఆలయ అంబులెన్సులో ఎక్కించుకుని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే నరసింహారావు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అంబులెన్సు డ్రైవర్లు అందుబాటులో లేకపోవడంపై మృతుడి బంధువులతో పాటు ఈఘటన చూసిన భక్తులంతా ఆవేదన చెందారు.

ఇదేమి తీరు?

ముక్కంటి ఆలయంలో మొత్తం ఏడుగురు డ్రైవర్లను నియమించారు. అంబులెన్సుతోపాటు అధికారుల వాహనాలకు వీరు విధులు నిర్వహించాలి. ఆలయం తరపున ఉన్న అంబులెన్సు కోసం షిఫ్టుల ప్రాతిపదికన నిరంతరం డ్రైవర్లు అందుబాటులో ఉండాలి. వేలాదిగా భక్తులు ఆలయానికి విచ్చేస్తుంటారు. ముఖ్యంగా రాత్రివేళలో ఆలయ ప్రాంగణంలో ఆరుబయట భక్తులు పెద్దసంఖ్యలో నిద్రిస్తుంటారు. పలుమార్లు రాత్రి వేళల్లో ప్రమాద ఘటనలు చోటు చేసుకున్నాయి. నాల్గో గేటు వద్ద నిద్రిస్తున్న భక్తులపై స్టోర్ కోసం నిత్యావసరసరుకులు తీసుకువచ్చిన మినీలారీ మూడేళ్లక్రితం దూసుకెళ్లింది. రాత్రివేళల్లో స్వల్ప ఘటనలు జరుగుతుంటాయి. ఇంతటి కీలకమైన ఆలయ స్థావరంలో అంబులెన్సు డ్రైవర్ విధుల్లో అప్రమత్తంగా లేకపోవడం విమర్శలకు తావిచ్చింది.

SOUTH INDIAN Bank

సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్. ప్రాంతీయ కార్యాలయం విజయవాడ
డి.నం.54-18/37/3-1, మొదటి అంతస్తు, రేడియో కాలనీ, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్-520008. ఇమెయిల్ ఐడి-ro1021@sib.co.in

Ref: RO/9021/ REC/GEN/48/25-26 తేది: 02.09.2025

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

1.	**మెసర్స్ మైథిలి హాస్పిటల్స్, ప్రాతినిధ్యం వహించు దీని భాగస్వాములు,** డి.నం.14/20, ICS రోడ్డు, గూడూరు, తిరుపతి (జిల్లా), ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ - 524010;	4.	**శ్రీమతి గుర్రం మైథిలి,** భర్త ఎల్.వెంకటరమణ బాబు, భాగస్వామి: మెసర్స్ మైథిలీ హాస్పిటల్స్, భాగస్వామి: మెసర్స్ మైథిలీ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్, భాగస్వామి: మెసర్స్ మైథిలీ మెడికల్స్, డి.నం.14/20, ICS రోడ్డు, ఈస్ట్ గూడూరు, గూడూరు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ - 524101;
2.	**మెసర్స్ మైథిలి మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్, ప్రాతినిధ్యం వహించు దీని భాగస్వాములు,** డి.నం.14/20, ఐసిఎస్ రోడ్డు, గూడూరు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ - 524101;	5.	**శ్రీ లింగంగుంట వెంకటరమణబాబు,** తండ్రి స్వర్గీయ సుందరరామయ్య, భాగస్వామి: మెసర్స్ మైథిలీ హాస్పిటల్స్, భాగస్వామి: మెసర్స్ మైథిలీ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్, భాగస్వామి: మెసర్స్ మైథిలీ మెడికల్స్, డి.నం.14/20, ICS రోడ్డు, ఈస్ట్ గూడూరు, గూడూరు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ - 524101;
3.	**మెసర్స్ మైథిలి మెడికల్స్, ప్రాతినిధ్యం వహించు దీని భాగస్వాములు,** డి.నం.14/20, ICS రోడ్డు, గూడూరు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ - 524101;	6.	**శ్రీ లింగంగుంట హితాయిషి** తండ్రి వెంకటరమణబాబు, భాగస్వామి: మెసర్స్ మైథిలీ హాస్పిటల్స్, భాగస్వామి: మెసర్స్ మైథిలీ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్, భాగస్వామి: మెసర్స్ మైథిలీ మెడికల్స్, డి.నం.14/20, ICS రోడ్డు, ఈస్ట్ గూడూరు, గూడూరు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ - 524101.

సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, నెల్లూరు శాఖ (సెక్యూర్డ్ క్రెడిటార్)కు తనఖాపెట్టబడినట్టి, సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినట్టి దిగువ వివరించిన స్థిరాస్తి పైన తెలిపిన రుణగ్రహీత మరియు హామీదారుల నుండి సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, నెల్లూరు శాఖ (సెక్యూర్డ్ క్రెడిటార్)కు చెల్లించవలసిన బకాయి **01.09.2025** నాటికి మెసర్స్ మైథిలి హాస్పిటల్స్ ఖాతాలో మొత్తం **రూ.5,61,58,058.92 (రూపాయలు ఐదు కోట్ల అరవై ఒక్క లక్షల యాభై ఎనిమిది వేల యాభై ఎనిమిది మరియు తొంభై రెండు పైసలు మాత్రమే)**, మెసర్స్ మైథిలి మెడికల్స్ ఖాతాలో మొత్తం **రూ.1,44,20,182.88 (రూపాయలు ఒక కోటి నలభై నాలుగు లక్షల ఇరవై వేల ఒక వంద ఎనభై రెండు మరియు ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే)** & మెసర్స్ మైథిలీ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ ఖాతాలో మొత్తం **రూ.1,25,46,856.34 (రూపాయలు ఒక కోటి ఇరవై ఐదు లక్షల నలభై ఆరు వేల ఎనిమిది వందల యాభై ఆరు మరియు ముప్పై నాలుగు పైసలు మాత్రమే)**తో పాటు వాటిపై భవిష్య వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరా రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది"** మరియు **"ఏది అక్కడ ఉంటే అదే"** నిబంధనపై **22.09.2025**న విక్రయించబడునని ముఖ్యంగా రుణగ్రహీత/హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఆస్తి యజమాని పేరు : శ్రీమతి గుర్రం మైథిలి

స్థిరాస్తి వివరణ :

శ్రీమతి గుర్రం మైథిలి పేరున గల ఎస్పీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, గూడూరు మండలం, తూర్పు గూడూరు గ్రామంలో సర్వే నం.లు 920-1,935-A, 935-E,918,929-A, 929-C, 934-2,933,932-B,932-A,929-B,917-2B, 934-1A,934-1B,934-1C,935-C,935-F,915-3,916,936-2B,917-1,919-1A, 919-1P1,919-2,928-1B,929-D,929-E వద్ద అన్ని ఇతర నిర్మాణాలు, మెరుగుదలలు, అనుభోగ హక్కులు, ప్రస్తుత మరియు అనుబంధాలతో పాటు ఎ. 18.80 సెంట్ల విస్తీర్ణ ఆస్తి యావత్తు. దిగువ పేర్కొన్న డాక్యుమెంట్లలో మరింత పూర్తిగా వివరించబడినది.

ఐటం నం.1 : భూమి కొలతలు ఎ.2.37 సెంట్లు. (ఎ.1.11 సెంట్లు+ఎ.0.64 సెంట్లు + ఎ.0.62 సెంట్లు) దిగువ విధంగా ఉన్నవి.

1 (i) ఎస్‌ఆర్‌ఓ. గూడూరు, విక్రయ దస్తావేజు నం.249/2017, తేది:09.02.2017లో ఖాతా నం.444, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.920-1లో ఎ.1.11 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు: వేలూరు శ్రీహరి రెడ్డికి చెందిన భూమి, పశ్చిమం: ఎక్విక్యూటెంట్‌కు చెందిన భూమి. ఉత్తరం: ఎక్విక్యూటెంట్‌కు చెందిన భూమి, దక్షిణం: ఇరిగేషన్ చానల్.

1 (ii) ఎస్‌ఆర్‌ఓ. గూడూరు, విక్రయ దస్తావేజు నం.249/2017, తేది:09.02.2017లో ఖాతా నం.444, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.935-ఎలో ఎ.0.64 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు:మాగుంట జగన్మోహన్ రెడ్డికి చెందిన భూమి, పశ్చిమం: మాగుంట జగన్మోహన్ రెడ్డికి చెందిన భూమి. ఉత్తరం: మాగుంట జగన్మోహన్ రెడ్డికి చెందిన భూమి. దక్షిణం: ఇరిగేషన్ చానల్.

1 (iii) ఎస్‌ఆర్‌ఓ. గూడూరు, విక్రయ దస్తావేజు నం.249/2017, తేది:09.02.2017లో ఖాతా నం.444, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.935-ఇలో ఎ.0.62 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు: మాగుంట జగన్మోహన్ రెడ్డికి చెందిన భూమి, పశ్చిమం: మాగుంట జగన్మోహన్ రెడ్డికి చెందిన భూమి, ఉత్తరం: ఇరిగేషన్ చానల్, దక్షిణం: మాగుంట జగన్మోహన్ రెడ్డికి చెందిన భూమి.

ఐటం నం.2 : ఎస్‌ఆర్‌ఓ. గూడూరు, విక్రయ దస్తావేజు నం.1030/2017, తేది:10.05.2017లో ఖాతా నం.444, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.918లో ఎ.1.75 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు: గుర్రం మైథిలీకి చెందిన భూమి, పశ్చిమం: పెన్న చైతన్య రెడ్డికి చెందిన భూమి, కొంత విస్తీర్ణం, గుర్రం మైథిలీకి చెందిన భూమి, ఉత్తరం: గుర్రం మైథిలీకి చెందిన భూమి, దక్షిణం: ఇరిగేషన్ చానల్.

ఐటం నం.3 : ఎస్‌ఆర్‌ఓ. గూడూరు, విక్రయ దస్తావేజు నం.1031/2017, తేది:10.05.2017లో ఖాతా నం.444, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.929-ఎ, 929-సి లో ఎ.0.41 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు: గుర్రం మైథిలీకి చెందిన భూమి, పశ్చిమం: గుర్రం మైథిలీకి చెందిన భూమి, ఉత్తరం: గుర్రం మైథిలీకి చెందిన భూమి, దక్షిణం: గుర్రం మైథిలీకి చెందిన భూమి.

ఐటం నం.4 : ఎస్‌ఆర్‌ఓ. గూడూరు, విక్రయ దస్తావేజు నం.1032/2017, తేది:10.05.2017లో ఖాతా నం.2033, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.929-బి, 932-ఎ, 932-బి, 933 మరియు 934-2లో ఎ.4.33 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు: వేలూరు శ్రీహరి రెడ్డికి చెందిన భూమి కొంత విస్తీర్ణం మరియు కామిరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి చెందిన భూమి కొంత విస్తీర్ణం. పశ్చిమం: గుర్రం మైథిలీకి చెందిన భూమి, ఉత్తరం: న్యాస సుధాకర్ రెడ్డికి చెందిన భూమి, కొంత విస్తీర్ణం మరియు దేవుని మాన్యంకు చెందిన భూమి కొంత విస్తీర్ణం. దక్షిణం: గుర్రం మైథిలీకి చెందిన భూమి.

ఐటం నం.5 : ఎస్‌ఆర్‌ఓ. గూడూరు, విక్రయ దస్తావేజు నం.1033/2017, తేది:10.05.2017లో ఖాతా నం.2033, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.917-2బి-బి, 934-1ఎ, 934-1బి, 934-1సి, 935-సి మరియు 935-ఎఫ్ లో ఎ.2.01 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు: గుర్రం మైథిలీకి చెందిన భూమి. పశ్చిమం: గుర్రం మైథిలీకి చెందిన భూమి. ఉత్తరం: సర్వేనం.937లో ఇరిగేషన్ చానల్ కొంత విస్తీర్ణం మరియు మాగుంట మధుసూదన్ రెడ్డికి చెందిన సర్వే నం.938 భూమి కొంత విస్తీర్ణం. దక్షిణం: ఇరిగేషన్ చానల్ కొంత విస్తీర్ణం మరియు గుర్రం మైథిలీ రెడ్డికి చెందిన సర్వే నం.913లో భూమి కొంత విస్తీర్ణం.

ఐటం నం.6 : భూమి విస్తీర్ణం ఎ.4.93 సెంట్లు. (ఎ.4.30 సెంట్లు+ఎ.0.63 సెంట్లు) దిగువ విధంగా ఉన్నవి.

6 (i) ఎస్‌ఆర్‌ఓ. గూడూరు, విక్రయ దస్తావేజు నం.1034/2017, తేది:10.05.2017లో ఖాతా నం.2033, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.915-3, 916 మరియు 936-2బి లో ఎ.4.30 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు: గుర్రం మైథిలీకి చెందిన భూమి, పశ్చిమం: ఎన్‌హెచ్-5 రోడ్, ఉత్తరం: చెరువు, దక్షిణం: పెన్న చైతన్య రెడ్డికి చెందిన భూమి.

6 (ii) ఎస్‌ఆర్‌ఓ. గూడూరు, విక్రయ దస్తావేజు నం.1034/2017, తేది:10.05.2017లో ఖాతా నం.2033, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.917-1లో ఎ.0.63 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు: పెన్న చైతన్య రెడ్డికి చెందిన భూమి, పశ్చిమం: గుర్రం మైథిలీకిచెందిన భూమి, ఉత్తరం: ఇరిగేషన్‌చానల్, దక్షిణం: పెన్నా చైతన్య రెడ్డికి చెందిన భూమి.

ఐటం నం.7 : ఎస్‌ఆర్‌ఓ. గూడూరు, విక్రయ దస్తావేజు నం.1035/2017, తేది:10.05.2017లో ఖాతా నం.2033, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.919-1ఎ, 919-1పి1, 919-2, 928-1బి, 929-డి మరియు 929-ఇ లో ఎ.3.00 సెంట్ల విస్తీర్ణ భూమి. సరిహద్దులు: తూర్పు: గుర్రం మైథిలీకి చెందిన భూమి, పశ్చిమం: గుర్రం మైథిలీకి చెందిన భూమి, ఉత్తరం: గుర్రం మైథిలీకి చెందిన భూమి, దక్షిణం: ఇరిగేషన్ చానల్ కొంత విస్తీర్ణం మరియు సర్వే నం.913 లో భూమి కొంత విస్తీర్ణం.

రిజర్వు ధర	రూ. **7,70,00,000/-** (రూపాయలు ఏడు కోట్ల డెబ్బై లక్షలు మాత్రమే)
బయానా (EMD)	రూ. **77,00,000/-** (రూపాయలు డెబ్బైఏడు లక్షలు మాత్రమే) బయానాను 21.09.2025న లేదా అలోగా సా.04.00 గం. వరకు డిపాజిట్ చేయవలెను
బిడ్ పెరుగుదల మొత్తం	రూ. **1,00,000/-** (రూపాయలు ఒక లక్ష మాత్రమే)
వేలం తేది మరియు సమయం	22.09.2025 ఉ.11.00 గం. నుండి మ.12.00 గం. వరకు (అమ్మకం ముగిసే వరకు 5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో)
బ్యాంకుకు తెలిసిన తాకట్లు రుణభారాలు	లేవు

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ వెబ్ పోర్టల్ (సెక్యూర్డ్ క్రెడిటర్) వెబ్‌సైట్ అనగా www.southindianbank.comలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. వివరాలు https://bankauctions.inలో కూడా లభిస్తాయి. ఆస్తి తనిఖీ, ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు లేదా బిడ్ల దాఖలుకు సంబంధించి ఏదేని తదుపరి స్పష్టీకరణ కోసం సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ 09000297130/ 09290616886ను సంప్రదించండి.

తేది: 02.09.2025, ప్రదేశం: విజయవాడ అధీకృత అధికారి, (చీఫ్ మేనేజర్)

శాస్త్రోక్తంగా వారాహి గణపతి హోమం



రామచంద్రాపురం, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శక్తిపీఠంలో మంగళవారం వారాహి గణపతి హోమం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా శక్తిపీఠంలోవెలసిన మరకతశక్తి కాళీ అమ్మవారితో పాటు శక్తిగణపతికి తిరుమంజనం చేశారు. ఉదయం 11,116 కుడుమలతో వారాహిగణపతి హోమం వేదపండితులు ప్రారంభించగా శక్తి పీఠాధీశ్వరి రమ్యానంద భారతి మధ్యాహ్నం పూర్ణాహుతితో ముగించారు. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం జరిగింది. కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతి శక్తిగణపతికి స్వామికి మంగళహారతులు ఇచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీకాంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు



చంద్రగిరి-మొగరాలలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

చంద్రగిరి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): పవన్‌కల్యాణ్ జన్మదినం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవర మనోహర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. జనసేన నాయకులు గోపిరాయల్, బోమ్మల కిషోర్, శ్రీనివాసులు, యువరాజు, సాయిరాయల్ పాల్గొన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి బీగాల అరుణ ఆధ్వర్యంలో చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథిగా జనసేన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ హాజరయ్యారు. నాయకులు మురళిరెడ్డి, నిరంజన్, చరణ్, తదితరులు పాల్గొన్నారు. పాకాల; మొగరాలలో జనసేన, టీడీపీ నాయకులు కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. ఆంజినేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు రొట్టెలు పంచిపెట్టారు. పాకాలలో అన్నదానం చేశారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవర మనోహర్, తలారి గురునాథ్, బి.మదునాయుడు, ఆర్.ఆనందచౌదరి తదితరులు పాల్గొన్నారు. **భాకరాపేట:** భాకరాపేటలో జనసేన నాయకులు ముత్యాలమ్మ ఆలయంలో 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో దేవర మనోహర, దూది జశ్వంత్, రూపేశ్, దాసరి శ్రీనివాసులు, సతీశ్, గణేశ్ పాల్గొన్నారు.

పంచాయతీ సమావేశానికి బందోబస్తు



చంద్రగిరి, ఆగస్టు, 2(ఆంధ్రజ్యోతి): రామిరెడ్డిపల్లె పంచాయతీ సాధారణ సమావేశం వాయిదా పడింది. గొడవలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వైసీపీ సర్పంచ్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి అందుబాటులో లేరని ఉపసర్పంచ్ వెంకటరమణకు చెక్కు పవర్ ఇచ్చారు. దీనిపై సర్పంచ్ కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్నారు. గతంలో సర్పంచ్ పంచాయతీకి వస్తే స్థానిక టీడీపీ నాయకులు అడ్డుకున్నారు. ఈక్రమంలో ఎంపీడీవో వెంకటరత్నం ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఉపసర్పంచ్ వెంకటరమణ మాత్రమే హాజరుకావడంతో సమావేశం వాయిదా పడింది.

వైఎస్ఆర్‌కు నాయకుల నివాళి



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మోహిత్‌రెడ్డి

చంద్రగిరి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ మండలాల్లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. చంద్రగిరిలో తుడా మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి హాజరై టవర్ క్లాక్ వద్ద వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, సర్పంచులు అగరాల భాస్కర్‌రెడ్డి, కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, మల్లం చంద్రమౌళిరెడ్డి దేవరాజులరెడ్డి, శంకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. **తిరుపతి రూరల్:** చిగురువాడ పంచాయతీలో వైసీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు ముచ్చేలి ధరణికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మోహిత్‌రెడ్డి హాజరై వైస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. అల్పాహారం పంపిణీ చేశారు. నాయకులు ముచ్చేలి మోహన్‌రామిరెడ్డి, ఎకిరణ్‌కుమార్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, వైఎంపీపీలు విడుదల మాధవరెడ్డి, వేముల యశోద, నాయకులు పాల్గొన్నారు. కుంట్రపాకంలో సర్పంచ్ శుభపద్మనాభరెడ్డి, కరమలవల్లీ నేతృత్వంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. నేతలు భరత్ కుమార్, అభినాష్‌రెడ్డి, మండలనాయకులు, పాల్గొన్నారు.

గోవిందధామ స్థలదాత మృతికి నాని సంతాపం



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే నాని

చంద్రగిరి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని స్వర్ణముఖి నది ఒడ్డున నిర్మిస్తున్న గోవింద ధామం స్థలదాత .రామచంద్రారెడ్డి మృతి బాధాకరమని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. రెడ్డివారిపల్లెకు చెందిన రామచంద్రారెడ్డి మంగళవారం మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే, స్థానిక నాయకులతో కలిసి ఆయన భౌతిక కాయానికి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ



పంపిణీ కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు

ఎర్రావారిపాలెం, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): సాగు చేసిన వరి పంటకు సరిపడా యూరియా పంపిణీ చేస్తామని వ్యవసాయ యాధికారి హరినాథ తెలిపారు. మండలానికి ప్రస్తుతం 450 బస్తాల యూరియా వచ్చింది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా మంగళవారం పోలీస్ బందోబస్తు మధ్య రైతులకు యూరియా అందజేశారు. మొదటి రోజు రైతులు భారీ సంఖ్యలో బారులు తీరారు 200 మంది రైతులకు పంపిణీ చేశారు. మండలానికి 14 టన్నుల యూరియా అవసరమని ప్రతిపాదనలు పంపినట్లు వ్యవసాయాధికారి చెప్పారు. కొందరు మద్యం తాగి వచ్చి గలాటకు ప్రయత్నించడంతో ఎస్సై బాలకృష్ణ చేరుకొని పరిస్థితిని చక్కదిద్దారు. సింగల్ విండో ప్రెసిడెంట్ శిరివేలు రఘునాథ, డైరెక్టర్ నాగరాజ, ఏవో హరినాథ తదితరులు పాల్గొన్నారు.

సెలూన్‌కిట్లు, చీరల పంపిణీ



సెలూన్‌కిట్లను అందిస్తున్న ఎమ్మెల్యే ఆరణి

తిరుపతి అర్బన్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నాయీబ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల పాటి బుజ్జిబాబు ఆధ్వర్యంలో స్థానిక గాంధీరోడ్డులో సెలూన్‌కిట్లు, చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరయ్యారు. పురుషులకు 500 సెలూన్‌కిట్స్, వంద మంది మహిళలకు చీరలు వితరణ చేశారు.

ఇంజనీర్ వేధింపులపై నిరసన

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఇంజనీర్ తాండవకృష్ణ తనను ఇబ్బందికి గురి చేస్తున్నారని ఎస్వీయూ ఇంజనీరింగ్ ఏఈ శ్రీనివాసరావు ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వాటర్ వర్క్స్ ఏఈగా ఉన్న తనను శానిటరీ విభాగానికి మార్చారని తెలిపారు. శానిటరీ విభాగానికి తాళాలు వేసి ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. విచారించి బాధ్యుడైన ఇంజనీర్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఆప్కాస్ ఉద్యోగుల వినతి



వినూకు వినతిపత్రమిస్తున్న ఉద్యోగ నాయకులు

తిరుపతిరూరల్, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): ఆప్కాస్ ఉద్యోగులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా కృషి చేయాలని సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జి.చిన్నబాబు, సీఐటీయూ జిల్లాకార్యదర్శి ఎస్. జయచంద్ర కోరారు. మంగళవారం వారు వెటర్నరీ వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వినూను కలసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నాలుగేళ్ల నుంచి జీతాలు పెంచడంలేదని, ప్రభుత్వ సంక్షేమపథకాలను వర్తింపచేయడంలేదని పేర్కొన్నారు. వర్సిటీ కార్యదర్శి మునిరాజు, ఉపాధ్యక్షులు గంగయ్య, సుభాన్, నందకిశోర్, బాబు, మురళినాయుడు, గురుకుమార్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో ఆలిండియా యాంటీ టెర్రరిస్టు ఫ్రంట్ చైర్మన్



తిరుచానూరు, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): పద్మావతి అమ్మవారిని మంగళవారం ఆలిండియా యాంటీ టెర్రరిస్టు ఫ్రంట్ చైర్మన్ ఎంఎస్ బిట్టా దర్శించుకున్నారు. ఆలయం వద్ద అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.. వేదపండితులు ఆయనను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రమేష్, ఏవీఎస్వో రాధాకృష్ణ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎంబీయూలో ఆధునిక సాంకేతికతపై సదస్సు



పరిశోధన పత్రాలు ప్రదర్శిస్తున్న ప్రతినిధులు

చంద్రగిరి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఎ.రంగంపేటలోని ఎంబీయూలో సోమ, మంగళవారాలలో ఐఈఈఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. దాసరి ఆడిటోరియంలో ఈసదస్సులో కృత్రిమ మేధస్సు(ఏఐ), డేటా సైన్స్ క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , సస్టైనబుల్ కంప్యూటింగ్ పరిష్కారాలు వంటి రంగాలలో తాజా పురోగతి ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు చర్చలు జరిపారు. ప్రతిష్ఠాత్మక జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు తమ ప్రసంగాల్లో ఈ సంయుక్త పరిశోధన కొత్త ఆవిష్కరణలకు దారితీస్తుందన్నారు. అకడమిక్, పరిశ్రమల మధ్య బలమైన సహకారం అవసరమన్నారు. యువ పరిశోధకులు, విద్యార్థులు తమ పరిశోధన పత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంబీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజ్ రామ్‌రావ్, రీసెర్చ్ ఇన్నోవేషన్ డీన్ డాక్టర్ శ్రీనివాసులు, ఇతర విశ్వవిద్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం



వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైసీపీ నేతల నివాళులు

తిరుచానూరు, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): తిరుచానూరులో మంగళవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా వైసీపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెయ్యిమందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి, ఎంపీటీసీలు యోగానందరెడ్డి, నరేష్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, వార్డు మెంబర్లు లోకేష్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డితో పాటు పార్టీ నేతలు హరి, అబ్దుల్లా, మోహన్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన బెస్త సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్



కలెక్టర్‌ను సన్మానిస్తున్న శ్రీధర్

తిరుపతి(కలెక్టరేట్), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటేశ్వర్‌ను రాష్ట్ర బెస్త సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

రచయిత దేవరాజుకు సన్మానం



దేవరాజును సన్మానిస్తున్న రంగస్థల కళాకారులు

తిరుపతి(కల్చరల్), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని ప్రముఖ రచయిత దేవరాజు జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రాయలసీమ రంగస్థలం కళాకారుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మానవత్వాన్ని ప్రేరేపిస్తూ మంచి నడకను అలవాటు చేసుకునే విధంగా దేవరాజు కథలు ఉంటాయని పలువురు కళాకారులు కొనియాడారు. కార్యక్రమంలో రంగస్థల కళాకారుల సంఘం సభ్యులు గుండాల గోపినాథ్‌రెడ్డి, కేఎన్‌రాజా, సోము, ఉమాపతి, జ్ఞానమ్మ, రాజేంద్ర, రాజశేఖర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, సురేష్ స్వామి పాల్గొన్నారు.

పైఅంతస్తుకు మోక్షం లేదా...?



నిలిచిపోయిన పైఅంతస్తు నిర్మాణ పనులు

తిరుపతిరూరల్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): పుదిపట్లను పలు సమస్యలు వెంటాడుతున్నాయి. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది కోసం గత వైసీపీ హయాంలో పైఅంతస్తు నిర్మాణ పనులను చేపట్టారు. కాంట్రాక్టర్‌కి సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో అసంపూర్తిగా పనులను వదిలేశారు. దీంతో వర్షాలకు గోడల మీద నీరు చేరి పాచిపట్టాయి. సచివాలయంలో 8మంది ఉద్యోగులు, 14మంది శానిటేషన్ సిబ్బంది పనిచేస్తున్నారు. గ్రామంలో పలు రోడ్లు ఛిద్రమయ్యాయి. పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వర్షం పడితే గుంతల్లో నీరు నిల్వచేరుతోంది. వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికీ కొన్ని చోట్ల మట్టిరోడ్లే దర్శనమిస్తున్నాయి. సిమెంటు రోడ్లని నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. కొన్ని వీధుల్లో మాత్రమే యూడీఎస్ సదుపాయమంది. పూర్తిస్థాయిలో యూడీఎస్ ఏర్పాటు చేయాల్సి ఉంది. జాతీయరహదారిని ఆనుకుని ఉన్న ఓవీధి మార్గంలో చిన్నపాటి వర్షం కురిసినా నీరు రోడ్డుకు అడ్డంగా నిల్వచేరుతోంది. దీంతో ఇబ్బంది పడుతున్నారు.

బిల్లులు చెల్లించక నిలిచిన నిర్మాణ పనులు



అధ్వాన రోడ్లలో ఇదొకటి

కరడు గట్టిన ఇద్దరు దొంగల అరెస్టు

● రూ.13.50 లక్షల విలువైన బంగారు నగల స్వాధీనం



తిరుపతి క్రైం పోలీసులు అరెస్టు చేసిన ఇద్దరు నిందితులు

తిరుపతి(నేరవిభాగం)సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని క్రైం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. జిల్లా క్రైం అదనపు ఎస్పీ నాగభూషణరావు తెలిపిన వివరాల మేరకు....తిరుపతికి చెందిన అక్కుర్తి నవీన్ అలియాస్ లవ్లీ, దేరంగుల జగదీష్‌లు స్నేహితులు. చిన్నప్పటి నుంచి జులాయిగా తిరగడానికి, అడ్డగోలుగా సంపాదించి జల్సాలకు ఖర్చు పెట్టడానికి అలవాటు పడ్డారు. నవీన్ తన సహచరులతో కలసి 2019 నుంచి 2023 వరకు 21 ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడ్డాడు. జగదీష్‌తో కలిసి ఇళ్ల దొంగతనాలే వృత్తిగా పెట్టుకునేవారు. తిరుపతితో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో తాళం వేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. ఈక్రమంలోనే వీరు గతనెల 14న బైరాగిపట్టెడలో ఉంటున్న టీటీడీ సూపరింటెండెంట్ శ్రీనివాసులు ఇంటి తాళాలు పగులకొట్టి బంగారు నగలు, వెండి వస్తువులు అపహరించారు. హైదరాబాదు నుంచి తిరిగి వచ్చిన శ్రీనివాసులు తన ఇంట్లో జరిగిన చోరీని గుర్తించి పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ చోరుల గుట్టురట్టుకు క్రైం డీఎస్పీ శ్యాంసుందర్ నేతృత్వంలో సీఐలు చిన్నపెద్దయ్య, శివకుమార్ రెడ్డి, ప్రకాష్‌కుమార్, ఎస్ఐ ప్రదీప్ కుమార్ రెడ్డి, సిబ్బంది బృందాలుగా గట్టి నిఘా పెట్టారు. ఈనేపథ్యంలో మంగళవారం మంగళంరోడ్డులోని బొంతాలమ్మ ఆలయం వద్ద ఈ ఇద్దరు దొంగలను పట్టుకున్నారు. వారి నుంచి 151 గ్రాముల బంగారు నగలతోపాటు నేరానికి వాడిన ఆటోను పోలీసులు సీజ్ చేశారు. కేసులో ప్రతిభ కనపరచిన అధికారులు, సిబ్బందిని ఎస్పీ హర్షవర్ధన రాజు అభినందించి నగదు రివార్డులు అందజేశారు.

నాయీబ్రాహ్మణులకు అండగా ప్రభుత్వం : ఆరణి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి అర్బన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నాయీబ్రాహ్మణులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. స్థానిక ఓ ప్రైవేటు హోటల్లో మంగళవారం రాత్రి నగర నాయీబ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకారం జరిగింది. సంఘం నగరాధ్యక్షుడిగా సహదేవ జయకుమార్, ప్రధాన కార్యదర్శిగా గల్లా దాము, కోశాధికారిగా ఉప్పలపాటి శివయ్య, ఉపాధ్యక్షుడిగా వడ్లమూడి కమల్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై కార్యవర్గాన్ని అభినందించారు. రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, కార్పొరేటర్ అన్నా అనిత, సిబ్యాల సుధాకర్ పాల్గొన్నారు.

గంగిరెద్దుల కాలనీవాసుల దీక్ష విరమణ

తిరుపతి(ఆటోనగర్), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): తిరుపతి ఆర్డీవో కార్యాలయం వద్ద రెండు రోజులుగా గంగిరెద్దుల కాలనీవాసులు, చేస్తున్న నిరసన దీక్షను ఆర్డీవో ఇచ్చిన హామీతో విరమించినట్లు సీపీఐ నాయకులు విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం సీపీఐ నాయకులు ఎ.రామానాయుడు, పి.మురళిలు శిబిరం వద్దకు చేరుకొని మద్దతు తెలిపారు. పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చేవరకు ఆందోళన ఆగదని వారు హెచ్చరించారు. కొంత సమయానికి ఆర్డీవో ఆందోళనకారులను పిలిచి చర్చించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు దీక్ష విరమించారు.

రచయిత ఇనాక్‌కు సన్మానం



ఆచార్య కొలకలూరి ఇనాక్‌ను సన్మానిస్తున్న దృశ్యం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ప్రముఖ రచయిత, ఎస్వీయూ మాజీ వీసీ, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్‌ను పద్మావతి మహిళా యూనివర్సిటీలో సన్మానించారు. తొలుత ఆ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఉమ, రిజిస్ట్రార్ రజనిని ఆయన మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ తర్వాత తెలుగు విభాగంలో ఆ విభాగాధిపతి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, అధ్యాపకులు డాక్టర్ వై.సుభాషిణి, డాక్టర్ డి.యువశ్రీ, విద్యార్థులు తదితరులు ఆయన్ను శాలువాతో సన్మానించారు. సాహిత్యానికి ఇనాక్ చేసిన సేవలను వారు కొనియాడారు. ఆయన మాట్లాడుతూ.. సాహిత్యాన్ని అధ్యయనం చేయడమే కాకుండా, విద్యార్థులు తమలోని భావాలకు అక్షర రూపం ఇవ్వాలని కోరారు. పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నేటి నుంచీ ఐఎస్‌వో ప్రతినిధుల బృందం పర్యటన

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఇంటర్నేషనల్ స్టాండర్డైజేషన్ ఆర్గనైజేషన్ (ఐఎస్‌వో) ప్రతినిధుల బృందం బుధవారం నుంచీ ఎస్వీయూనివర్సిటీలో పర్యటించనుందని వర్సిటీ రిజిస్ట్రార్ మాదాల భూపతి నాయుడు తెలిపారు. రెండ్రోజుల పాటు అన్ని విభాగాల్లోని సదుపాయాలు, ప్రమాణాలను వారు పరిశీలిస్తారు. ఈ బృందానికి వర్సిటీ రీసెర్చ్ డీన్ నరసింహ నేతృత్వం వహిస్తారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

డ్వాక్రా యాప్ ద్వారా సమగ్ర సమాచారం

● సెర్ప్ సీఈవో అరుణ



మాట్లాడుతున్న సెర్ప్ సీఈవో అరుణ, డీఆర్‌డీఏ పీడీ తదితరులు

తిరుపతి రూరల్, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): డ్వాక్రా సంఘాలకు సంబంధించి రుణాలు,చెల్లింపులు 'మనడబ్బులు-మనలెక్కలు' యాప్ ద్వారా తెలుసుకునే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని సెర్ప్ సీఈవో వాకాటి అరుణ తెలిపారు. తిరుపతి రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జిల్లా వెలుగు కార్యక్రమాల సమీక్షా సమావేశానికి ఆమె హాజరయ్యారు. అరుణ మాట్లాడుతూ ఏడాదిలో ప్రతి సభ్యురాలికి కావాల్సిన రుణాలు, వినియోగం తదితర వివరాలతో ముందస్తుగా తెలుసుకుని వార్షిక రుణ, జీవనోపాధుల ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిసభ్యురాలిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి పీఎంఎఫ్‌ఎంఈ, పీఎంఈజీపీ, ముద్ర, ఉన్నతి, బ్యాంకు రుణాలను మంజూరు చేయించడంతోపాటు సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగుపరిచేలా శిక్షణ ఇస్తామన్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో తీసుకుంటున్న రూ.3200కోట్ల మేర రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సభ్యులకు సూచించారు. డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు, అడిషనల్ పీడీ ప్రభావతి, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయానికి బంగారు తాపడం నాగపడగల వితరణ



శ్రీకాళహస్తి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయానికి మంగళవారం విజయవాడకు చెందిన పల్లార రాజు రాగిరేకుపై బంగారు తాపడం చేసిన రూ.1.22లక్షలు విలువైన నాగ పడగలను, అదే విధంగా ద్రాక్షారా మానికి చెందిన పూర్ణచంద్రరావు రూ.1.22 లక్షల విలువైన నాగపడగలను వితరణ చేశారు. వీటిని ఆలయ ఈవో బాపిరెడ్డికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌తో కలిసి అందజేశారు. ఈవో వారికి కృతజ్ఞతలు తెలిపి అంతరాలయ దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేద పండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు 300 బస్సులతో అంతర్రాష్ట్ర ఒప్పందం



సమావేశమైన ఏపీ, తమిళనాడు ఆర్టీసీ ఉన్నతాధికారులు

తిరుపతి(ఆర్టీసీ), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఈనెల 24నుంచి ప్రారంభంకానున్న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో 300 ఏపీఎస్, టీఎన్ ఆర్టీసీ బస్సులతో అంతర్రాష్ట్ర రవాణాకు ఒప్పందం కుదిరింది. మంగళవారం స్థానిక డీపీటీవో కార్యాలయంలో ఏపీ, తమిళనాడు ఆర్టీసీ ఉన్నతాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవారి బ్రహ్మోత్సవ పర్వదినాల్లో బస్సులు నడపడంపై విస్తృతంగా చర్చించి ఏయే మార్గాల్లో ఏ రాష్ట్ర బస్సులు తిప్పాలనేదానిపై పరస్పరం ఒప్పందం చేసుకున్నారు. బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా తిరుపతి నుంచి పలు మార్గాల్లో తమిళనాడులోని వివిధ ప్రాంతాలకు 150 ఏపీఎస్ ఆర్టీసీ, 150 తమిళనాడు బస్సులు(స్పెషల్స్) నడిపేందుకు అంగీకరించారు. ఈ ప్రత్యేక బస్సులు ఈనెల 23నుంచి అక్టోబరు 6వ తేదీ వరకు నడపనున్నాయి. ఇప్పటి నుంచి సన్నాహాలు ప్రారంభించాలని ఇరు రాష్ట్రాల ఆర్టీసీ ఉన్నతాధికారులు కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీపీటీవో జగదీష్, డిప్యూటీ సీటీఎం విశ్వనాథం, సీఎంఈ బాలాజీ, డిపోల మేనేజర్లు, తమిళనాడు ఆర్టీసీ అధికారులు మోహన్, గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

7 నుంచి 13 వరకూ అలిపిరి దివ్యానుగ్రహం హోమ టికెట్ల నిలిపివేత

తిరుమల/తిరుపతి (కల్చరల్), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): అలిపిరిలోని శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం ఆన్‌లైన్ టికెట్ల జారీని ఏడురోజుల పాటు నిలిపివేస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఆ ప్రాంతంలో అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు, నవనీకరణ తదితర కారణాల నేపథ్యంలో ఈ నెల 7 నుంచి 13వ తేదీ వరకు ఆన్‌లైన్ టికెట్ల జారీని రద్దు చేశారు. ఈ ఏడురోజులు దివ్యానుగ్రహ హోమం మరోచోట ఏకాంతంగా నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా రోజుకు 200 టికెట్లను కేటాయిస్తున్న విషయం తెలిసిందే.

లక్ష్మీపురం కూడలి సుందరీకరణ పనులు
త్వరగా పూర్తి చేయండి: కమిషనర్


మాస్టర్ ప్లాన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ మౌర్య, డిప్యూటీ మేయర్లు ఆర్సీ మునికృష్ణ, ముద్ర నారాయణ

తిరుపతి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): నగరంలోని లక్ష్మీపురం కూడలి వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులు ఆకర్షణీయంగా త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో డిప్యూటీ మేయర్లు ఆర్సీ మునికృష్ణ, ముద్ర నారాయణ వినతి మేరకు మంగళవారం తొండమాన్ చక్రవర్తి, హీరో హోండా షోరూమ్ పక్కన గల మాస్టర్ ప్లాన్ రోడ్లు, పద్మావతిపురం, లక్ష్మీపురం కూడలిలో జరుగుతున్న సుందరీకరణ పనులను కార్పొరేటర్ ఎస్.కె.బాబు, అధికారులతో కలసి పరిశీలించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసికుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి, పద్మావతి పురం సర్పంచ్ రాజేంద్ర, గణపతి నాయుడు తదితరులు ఉన్నారు

అభివృద్ధి పనులపై సమీక్ష

తిరుపతి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సకాలంలో, నాణ్యతతో పూర్తి చేయాలని, ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్, పారిశుధ్యంపై హెల్త్ అధికారులు, పన్నుల వసూళ్లపై రెవెన్యూ అధికారులు, అక్రమ నిర్మాణాలు తదితరాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కమిషనర్‌కు వివరించారు. డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు పద్ధతిలో పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి

తిరుపతి(కల్చరల్), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానంలో కాంట్రాక్టు పద్ధతిలో డిప్యూటీ ఈవో పోస్టులను భర్తీ చేయడానికి గత నెల 23వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని టీటీడీ ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఆ మేరకు మంగళవారం ఈవో శ్యామలరావుకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా పదోన్నతులు ఇవ్వకుండా కోర్టు కేసులు ఉన్నాయనే నేపథ్యంలో నిలుపుదల చేశారని తెలిపారు. దీంతో పరిపాలనలోని పలు విభాగాల్లో ఖాళీలు ఎక్కువై ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపై పనిభారం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. టీటీడీలో ఇప్పటికైనా పదోన్నతులు కల్పించడానికి సత్వర చర్యలు తీసుకుని కాంట్రాక్టు పద్ధతిలో పోస్టుల భర్తీ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు గోల్కొండ వెంకటేశం, కాటా గుణశేఖర్, నైనార్ పద్మనాభం, ఎస్.వెంకటమునిరాజు, ఎల్ఎన్‌వీ రవికుమార్, కల్పన, వాసు, రామకృష్ణ, భాస్కర్ జాటోత్, శేషగిరి, ఇందిరా, రాజ్‌కుమార్, మునివెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శెట్టిపల్లి భూసమస్యలు పరిష్కరించండి
● కలెక్టర్‌కు అఖిలపక్ష నేతల వినతి


కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతిపత్రం ఇస్తున్న అఖిలపక్ష నేతలు

తిరుపతి(కలెక్టరేట్), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): శెట్టిపల్లి భూసమస్యను పరిష్కరించాలని, ఈ నెల 4న జరిగే మంత్రివర్గ సమావేశంలో పరిష్కారం చూపకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని అఖిలపక్ష రాజకీయ పార్టీ నేతలు హెచ్చరించారు. శెట్టిపల్లి భూసమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌కు మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బులు వెచ్చించి కొనుగోలుచేసిన వారికి రెండు సెంట్ల స్థలాన్ని, రైతులకు ప్లాట్ల రూపంలో వారి వాటా మేరకు ఇచ్చి ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. సీఎం, మంత్రులకు ఈ సమస్యపై అనేక మార్లు వినతిపత్రాలు ఇచ్చామన్నారు. శెట్టిపల్లి భూసమస్యకు పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళన చేపడుతామన్నారు. అనంతరం కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ శెట్టిపల్లి భూములపై ప్రభుత్వానికి నివేదిక పంపించామని, త్వరలో సమస్యను పరిష్కరిస్తామని అఖిలపక్ష నేతలకు హామీ ఇచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సీపీఐ జిల్లా మురళి, ఆర్‌పీఐ నేత అంజయ్య, కాంగ్రెస్ నగర పార్టీ అధ్యక్షుడు చిట్టిబాబు, వైసీపీ కార్పొరేటర్ వెంకటేశ్వర్లు, వామపక్ష పార్టీలకు చెందిన నేతలు కందారపు మురళి, చిన్నం పెంచులయ్య, రాధాకృష్ణ, విశ్వనాథ్, హరికృష్ణ, వెంటకరత్నం, మల్లంగుంట రవిచంద్రారెడ్డి, జయచంద్ర, వేణుగోపాల్, సాయిలక్ష్మి తదితరులున్నారు.

పేదలకు అన్నదానం

తిరుపతి అర్బన్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): వినాయక చవితి వేడుకల్లో భాగంగా మంగళవారం మధ్యాహ్నం స్థానిక చెన్నారెడ్డికాలనీలో అలిపిరి మారుతినగర్ గరుడయూత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రసాద్, చిన్న, నాగరాజ్, నరేంద్రబాబు, విజయ్, వెంకటేష్, రాజా, మహేష్, శివ, వేలు, శ్రీను, నరేష్, కేతన్, వాసు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, N.PALANIAPPAN alias N. PALANIYAPPAN, S/o NAGAPPAN KARUPPAN CHETTIAR, residing at 2-312/11, J1, Sri Sai Enclave Apartment, Kongareddypalli, Chittoor-517001, AP. Hereby declare that I have changed my name from N.PALANIAPPAN alias N.PALANIYAPPAN to PAZHANIYAPPAN NAGAPPAN.
AJT - 4667

CHANGE OF NAME & D.O.B
I, K. AMMANI W/o K. DORASWAMY REDDY, R/at Kondakinda Palli, Vedurukuppam (M), Tirumalaiah Palli, AP, declare that my name has been mentioned as Kamasani Ammanamma in my son's HDFC Life Insurance Policy No. 25611268, whereas my correct name is K. AMMANI. My correct date of birth is 01-01-1967 (Instead of 10-01-1965). K.AMMANI and KAMMASANI AMMANAMMA both names are one person Hereafter, I shall be known as K. AMMANI for all purposes.
AJT -1590

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 246584

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, దట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

పదవీ విరమణ పొందిన పోలీసులకు సన్మానం


పదవీ విరమణ పొందిన పోలీసులను సన్మానించిన ఎస్పీ

తిరుపతి(నేరవిభాగం), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను మంగళవారం పోలీసు అతిథిగృహంలో ఎస్పీ హర్షవర్ధన రాజు ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన తిరుపతి రూరల్ ఎస్‌ఐ మూర్తి, పుత్తూరు ఏఎస్‌ఐ డీబీ రాజు, ఏఆర్ ఎస్‌ఐ రవి, వెస్ట్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ నిర్మలను ఎస్పీ శాలువాలతో సన్మానించారు. అదనపు ఎస్పీ వెంకట్రావు, ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, ఆర్‌ఐ రమణారెడ్డి, ఆర్‌ఐ నదియా, పోలీసు అసోసియేషన్ నాయకులు సోమశేఖర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతులకు దుస్తుల పంపిణీ


నవజీవన్‌లో పిల్లలకు దుస్తులు పంపిణీ చేస్తున్న కిరణ్‌రాయల్

తిరుపతి అర్బన్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జన్మదినం సందర్భంగా తిరుపతి జనసేన ఇంచార్జ్ కిరణ్‌రాయల్ ఆధ్వర్యంలో తిరుచానూరురోడ్డులోని నవజీవన్ అంధుల ఆశ్రమంలో మంగళవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక ప్రతిభావంతుల మధ్య భారీ కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేసి స్వీట్స్ పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ సేవలు దేశానికి అవసరమని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆ దేవదేవుడిని వేడుకున్నానన్నారు. సుభాషిణి, మనోజ్, కిషోర్, సాయిదేవ్, నవీన్, పురుషోత్తం, రాధ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు ఫోన్లు, నిత్యావసర సరుకుల పంపిణీ


నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, పులుగోరు మురళీ, హెల్త్ ఆఫీసర్ యువఅన్వేష్

తిరుపతి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): తిరుపతి నగరపాలక సంస్థలో పనిచేసే 30 మంది పారిశుధ్య కార్మికులకు వినాయక చవితిని పురస్కరించుకుని యాదవ వీధి యువత నిత్యావసర సరుకులతో పాటు మొబైల్ ఫోన్‌ను అందించింది. యాదవవీధిలోని యువత ఆధ్వర్యంలో కరిమారియమ్మ గుడి వద్ద రూ.8లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన కామాక్షి దీపాల వినాయకుడి వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, టీడీపీ నాయకుడు పులుగోరు మురళీకృష్ణా రెడ్డి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొని అందజేశారు. లోకేశ్, దయ, బాలాజీ రెడ్డి, కోదండరామి రెడ్డి, శరత్ చౌదరి, సుధాకర్, ఆనంద్, బాబు, సౌర్య, సాయి పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి


వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న భూమన, మేయర్ శిరీష, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, అభినయ్ తదితరులు

తిరుపతి(జీవకోన), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): వైఎస్ఆర్ వర్ధంతిని మంగళవారం స్థానిక తుడా సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి వైసీపీ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేయర్ శిరీష, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ సమన్వయకర్త అభినయ్, టౌన్‌బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, నగర అధ్యక్షుడు మల్లం జయచంద్రారెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇడుపులపాయలో...


వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న టౌన్‌బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి తదితరులు

ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద తిరుపతి కోఆపరేటివ్ టౌన్‌బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆది నారాయణరెడ్డి, బాలాజీ, శ్రీకాంత్‌రెడ్డి, ప్రసాద్, హరికృష్ణరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలకు విరాళం


పాఠశాలకు విరాళంగా కుర్చీలను అందజేస్తున్న సుభాషిణి

తిరుపతి(విద్య), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన రాష్ట్ర మహిళా నాయకురాలు ఆకేపాటి సుభాషిణి పాఠశాలకు విరాళం అందజేశారు. మంగళవారం కొర్లగుంట పెద్దబావి వీధిలోని మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్‌కు రూ.20 వేల విలువజేసే కుర్చీలను ప్రధానోపాధ్యాయులు ఖాదర్‌బాషాకు అందజేశారు. అనంతరం విద్యార్థులందరికీ మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో జనసేన నాయకులు, ఉపాధ్యాయులు సరిత, నిర్మల, శ్రీనివాస్, సుజాత, కల్పన తదితరులు పాల్గొన్నారు.

గోవిందరాజస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలకు
శాస్త్రోక్తంగా అంకురార్పణ


అంకురార్పణ పూజలు నిర్వహిస్తున్న పండితులు

తిరుపతి(కల్చరల్), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో మూడు రోజులపాటు జరిగే పవిత్రోత్సవాలకు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఈ సందర్భంగా రుత్విక్‌వరణంలో భాగంగా రుత్వికులకు విధులు కేటాయించి వస్త్ర సమర్పణ చేశారు. సాయంత్రం విమాన ప్రాకారం చుట్టూ సేనాధిపతి ఊరేగింపు నిర్వహించారు. తర్వాత యాగశాలలో అంకురార్పణ పూజలను విశేషంగా చేశారు. నిత్యపూజల్లో తెలిసీ తెలియక జరిగే దోషాల వల్ల పవిత్రతకు ఎటువంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతియేటా మూడు రోజులపాటు ఈ పవిత్రోత్సవాలను నిర్వహిస్తారు. ఈ నెల 5వ తేదీ వరకు జరగనున్న ఈ పవిత్రోత్సవాల్లో బుధవారం పవిత్ర ప్రతిష్ఠ చేసి యాగశాలలో అకల్మష ప్రాయశ్చిత్తం, పంచగవ్య ప్రాసన, స్నపన తిరుమజనం చేస్తారు. సాయంత్రం ఉత్సవ మూర్తుల తిరువీధి ఉత్సవం జరగనుంది. గురువారం స్నపన తిరుమంజనంతోపాటు పవిత్రాల సమర్పణ, ఆఖరి రోజున శుక్రవారం పూర్ణాహుతితో ఈ పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. ఈ పవిత్రోత్సవ పూజల్లో భక్తులు రూ.500ల టిక్కెట్టుతో పాల్గొనవచ్చని అధికారులు తెలిపారు. ఒక్కో టిక్కెట్టుపై ఇద్దరికి ప్రవేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్, చిన్న జీయర్, ఆలయ డిప్యూటీ ఈవో వీఆర్‌శాంతి, ఏఈవో నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ చిరంజీవి, ఆలయ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు



అలిపిరి పాదాల మండపం వద్ద కొబ్బరికాయలు కొడుతున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రుయా ఆస్పత్రి వద్ద అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే, ఆయన బృందం

తిరుపతి అర్బన్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): జనసేనాని, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ 55వ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అభిమానులు, నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుతగా స్థానిక బీసీ బాలికల హాస్టల్స్‌లోని బాలికల మధ్య భారీకేక్ కట్ చేసి, పుస్తకాలు, పెన్నులు, దుప్పట్లు పంపిణీ చేశారు. అలిపిరి పాదాల మండపం వద్ద వెయ్యి కొబ్బరికాయలు సమర్పించి పవన్‌కల్యాణ్ ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రసూతి ఆస్పత్రిలో బాలింతలకు పండ్లు, బ్రెడ్లు, దుప్పట్లు వితరణ చేశారు. మధ్యాహ్నం రుయా ఆస్పత్రి వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన ఇద్దరు బాలికలకు తన కార్యాలయం వద్ద రెండు సైకిళ్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ రియల్‌హీరో అని కొనియాడారు. ప్రజలకు సేవచేయాలన్న నిబద్ధతే రాజకీయాల్లో ఆయన్ను ఉన్నత శిఖరాల్లో నిలుపుతోందన్నారు. పవన్‌కల్యాణ్‌తో పాటు మెగా కుటుంబానికి వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పి.హరిప్రసాద్, జనసేన నగరాధ్యక్షుడు రాజారెడ్డి, సాని శీను, వీరిశెట్టి సుమన్‌బాబు, ఆవుల పాటి బుజ్జిబాబు, నీలాద్రి, హరిశంకర్, దినేష్ జైన్, జానకిరామ్, యువరాజ్, కె.ఎం.కె.లోకేశ్, కార్పొరేటర్లు, నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారతీయ జ్ఞాన పరంపరను కొనసాగించాలి
● సంస్కృత వర్సిటీ అంతర్జాతీయ సదస్సులో వక్తలు


ప్రారంభ సభలో ప్రసంగిస్తున్న వక్త

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): భారతీయ జ్ఞాన పరంపరను కొనసాగించడానికి సంస్కృత పండితులు కృషి చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. జాతీయ సంస్కృత యూనివర్సిటీలో విద్యా వ్యవస్థ - సాంకేతికత అంశంపై చేపట్టిన మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు మంగళవారం ప్రారంభమైంది. ఇందులో సంస్కృత వర్సిటీ వీసీ ప్రొఫెసర్ కృష్ణమూర్తి, వేద వర్సిటీ వీసీ ప్రొఫెసర్ రాణిసదాశివమూర్తి, అమెరికా, ఇంగ్లాండ్, నేపాల్ ప్రతినిధులు కృష్ణకీర్తిప్రభు, లూసిగెస్ట్, టికరాం నౌపానె తదితరులు పాల్గొని మాట్లాడారు. విద్యా వ్యవస్థలో సాంకేతిక వినియోగం పెరగాలన్నారు. తద్వారా సంస్కృత భాష, సాహిత్య వ్యాప్తికి కృషి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటనారాయణరావు, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ రాధాగోవిందత్రిపాఠి, అధ్యాపకులు, విద్యార్థులు, వివిధ ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం


నాగార్జున

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఎస్వీయూ ఇంగ్లీషు విభాగ పరిశోధకుడు కె.నాగార్జున డాక్టరేట్ పొందారు. గయ్ దీ మాపాసాంత్ ఎంపిక చేసిన కథలు - వస్తు వైవిధ్యం అంశంపై రిటైర్డు ప్రొఫెసర్ కుసుమ హరినాథ్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు.

అన్నదానం

తిరుపతి(ఉపాధ్యాయనగర్), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఏబీవీపీ జాతీయ కార్యదర్శి నాగోతు హరినాయుడి జన్మదినం సందర్భంగా మంగళవారం స్విమ్స్ ఆస్పత్రి వద్ద రోగుల సహాయకులకు అన్నదానం చేశారు. హరినాయుడితోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, టీటీడీబోర్డ్ సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



14న జాతీయ మహిళా సాధికారత బృందం చంద్రగిరి కోట సందర్శన


చంద్రగిరి కోటను పరిశీలిస్తున్న అధికారులు

చంద్రగిరి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో ఈనెల 14, 15 తేదీల్లో మహిళా సాధికారత కమిటీ సభ్యుల జాతీయ స్థాయి సమావేశం జరగనుంది. సమావేశానికి లోకసభ స్పీకర్‌తో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లు, మహిళా సాధికారత కమిటీ సభ్యులు, పార్లమెంటు మహిళా సాధికారత కమిటీ సభ్యులు, రాష్ట్ర గవర్నర్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు తదితర ప్రముఖులు హాజరుకానున్నారు. ఈసందర్భంగా వారు చారిత్రాత్మక ప్రాశస్త్యత కలిగిన కోటను సందర్శించనున్నారు. అదే రోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విందుకూ కోట వేదిక కానుంది. ఇందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఈనేపథ్యంలో రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ సెక్రటరీలు రాజ్‌కుమార్, ఈశ్వర్‌రావులతో కూడిన బృందం, జిల్లా అధికారులు కలిసి మంగళవారం చంద్రగిరి కోటను సందర్శించారు. ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఆర్డీవో రామ్మోహన్, ఏపీ టూరిజం ఆర్డీ రమణ ప్రసాద్, డీటీ దివాకర్, కోట సీఐ బాలకృష్ణారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నవంబరు వరకూ ప్రత్యేక రైళ్ల పొడిగింపు

తిరుపతి(సెంట్రల్), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): దీపావళి, దసరా సందర్భంగా కొన్ని మార్గాల్లో నడుస్తున్న వారాంతపు ప్రత్యేక రైళ్లను అక్టోబరు నుంచి నవంబరు వరకు పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నుంచి సాయినగర్ షిరిడీ, నరసాపురం నుంచి తిరువణ్ణామలైల మధ్య నడుస్తున్న ప్రత్యేక రైళ్లు అక్టోబరు 5 నుంచి నవంబరు 24 వరకు నడుస్తాయి. తిరుపతి నుంచి షిరిడీకి ప్రత్యేక రైలు(07637), షిరిడీ నుంచి తిరుపతికి ప్రత్యేక రైలు(07638) నవంబరు 24 వరకు రాకపోకలు సాగిస్తాయి. నరసాపురం- తిరువణ్ణామలై (07219-07220), హైదరాబాదు- కన్యాకుమారి(07230-07229), కాచిగూడ-మధురై (07191-07192), హైదరాబాదు- కొల్లాం ప్రత్యేక రైళ్లు (07193-07194) రేణిగుంట, తిరుపతిల మీదుగా నవంబరు నెలాఖరు వరకు నడుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

సర్వదర్శనానికి 7 గంటలు



తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 7 గంటల సమయం పడుతోంది. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 11 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 4 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

ఆదివారం హుండీ ఆదాయం: రూ.4.03 కోట్లు

సోమవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 65,384

తలనీలాలు సమర్పించినవారు: 22,512



కథనం, ఇంటర్వ్యూ
తిరుపతి, ఆంధ్రజ్యోతి

పుట్టింది చంద్రగిరి నియోజకవర్గంలోని పులివర్తివారిపల్లెలో. పెరిగిందీ, చదివిందీ మాత్రం చిత్తూరులో. పులివర్తివారిపల్లె సర్పంచుగా చేసినా చిత్తూరు రాజకీయాల మీదే ప్రేమ ఎక్కువ. అనూహ్య పరిస్థితుల్లో చంద్రగిరినే పులివర్తి నాని.. తన రాజకీయ క్షేత్రంగా స్థిరపరచుకోవాల్సి వచ్చింది. టీడీపీలో తొలినుంచీ చురుకైన నేతగా గుర్తింపు పొందారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు తెలుగు యువత అధ్యక్షుడిగా, టీడీపీ అధ్యక్షుడిగా పనిచేశారు. 2018లో చంద్రగిరి టీడీపీ ఇంఛార్జిగా నియమితులయ్యారు. 2019 ఎన్నికల్లో చంద్రగిరి నుంచీ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. అయినా జనంలోనే వుండి 2024 ఎన్నికల్లో భారీ ఆధిక్యతతో ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. నిరంతరం జనంలో ఉంటూ, వారు చెప్పింది వింటూ, భారీ ప్రతిపాదనలతో చంద్రబాబు, లోకేశ్‌లను కలుస్తుంటారు. నిధుల సులువులెరిగి, సాధించే ప్రయత్నాలు చేస్తుంటారు. తొలి ఏడాదిలో చంద్రగిరి నియోజకవర్గంలో చేసిన, చేయబోతున్న పనుల గురించి ఆంధ్రజ్యోతి ప్రతినిధితో పులివర్తి నాని పంచుకున్న అంశాలు ఇవి..


నాడు
పాకాల మండలం నేంద్రగుంట - దామలచెరువు మార్గంలో ఊట్లవారిపల్లె గతంలో రోడ్డు (ఫైల్ ఫొటో)


నేడు
అదే రోడ్డు ఇప్పుడిలా ఉంది

ప్రోగ్రెస్ రిపోర్ట్

ఏడాదిలో ఏం చేశారు?

రూ.350 కోట్లతో అభివృద్ధి పరుగులు

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

- రూ. 75 కోట్లతో తారు, సీసీ రోడ్లు
- రూ. 600 కోట్లతో పనులకు ప్రతిపాదనలు
- పరిశ్రమల కోసం భూముల గుర్తింపు

చెరువులకు 187కోట్లు

చంద్రగిరి నియోజకవర్గంలో ఇరిగేషన్ శాఖ ద్వారా చెరువుల ఆధునీకరణకు, పూడికతీత తదితర అభివృద్ధి పనుల కోసం రూ. 220.13 కోట్లతో 180 పనులు ప్రతిపాదించగా రూ. 187.40 కోట్లతో 63 పనులను ప్రభుత్వం మంజూరు చేసింది. పాకాల మండలంలో రూ. 54 కోట్లు, చంద్రగిరి మండలంలో రూ. 15.60 కోట్లు, చిన్నగొట్టిగల్లు మండలంలో రూ. 24 కోట్లు, ఎర్రావారిపాలెం మండలంలో రూ, 33 కోట్లు, తిరుపతి రూరల్ మండలంలో రూ. 40.80 కోట్లు, రామచంద్రాపురం మండలంలో రూ. 20 కోట్లు చొప్పున ఖర్చు చేశాం.

తొలి ఏడాది చేసినవి ఇవీ..

రూ. 27.10 కోట్లతో వేసిన ఆర్ అండ్ బీ రోడ్లు

- రూ. 8 కోట్లతో వేదాంతపురం నుంచీ రాయలచెరువు కట్టమీదుగా అనుప్పల్లి వరకూ రోడ్డు
- రూ. 1.40 కోట్లతో చంద్రగిరి టవర్ క్లాక్ సెంటర్ నుంచీ శ్రీనివాస మంగాపురం వరకూ.
- రూ. 1.40 కోట్లతో నేంద్రగుంట నుంచీ దామలచెరువు వరకు
- రూ. 6 కోట్లతో భాకరాపేట నుంచీ తలకోన వరకూ 14 కిలోమీటర్లు.
- రూ. 1.60 కోట్లతో పెద్దమల్లెల నుంచీ ఎర్రావారిపాలెం వరకూ 8 కిలోమీటర్లు.
- రూ. 2.40 కోట్లతో పింఛా రోడ్డు నుంచీ ఉస్తికాయలపెంట వరకూ 7 కిలోమీటర్లు.
- రూ. 2 కోట్లతో పాకాల నుంచీ పి.కొత్తకోట వరకూ 5.20 కిలోమీటర్లు
- రూ. 1.30 కోట్లతో భాకరాపేట నుంచీ చట్టివారిపాలెం, పులికుంట్లవారిపల్లి వరకూ 5.80 కిలోమీటర్లు.
- రూ. 3 కోట్లతో కుప్పం బాదూరు నుంచీ గుండేడు కనం మీదుగా కొత్త నెన్నూరు వరకూ.

రూ. 63.58 కోట్ల ఉపాధి నిధులతో సీసీ రోడ్లు

- రూ. 3.55 కోట్లతో తిరుపతి రూరల్‌లో 38 సీసీ రోడ్లు, ● రూ. 10.28 కోట్లతో పాకాలలో వంద సీసీ రోడ్లు
- రూ. 22.04 కోట్లతో చంద్రగిరిలో 144 సీసీ రోడ్లు, ● రూ. 4.47 కోట్లతో చిన్నగొట్టిగల్లులో 77 సీసీ రోడ్లు
- రూ. 4.27 కోట్లతో ఎర్రావారిపాలెంలో 84 సీసీ రోడ్లు, ● రూ. 3.12 కోట్లతో రామచంద్రాపురంలో 26 సీసీ రోడ్లు

గోకులం షెడ్లు

- రూ. 6.25 కోట్లతో చిన్నగొట్టిగల్లులో 272 షెడ్లు, ● రూ. 5.84 కోట్లతో ఎర్రావారిపాలెంలో 281 షెడ్లు
- రూ. 1.88 కోట్లతో చంద్రగిరిలో 93 షెడ్లు, ● రూ. 1.85 కోట్లతో పశువులకు 451 నీటి తొట్టెలు.

- నియోజకవర్గంలో తాగునీటి సరఫరా కోసం రూ. 35.30 కోట్లతో 538 పనులు మంజూరు చేయించా. అందులో రూ. 12.54 కోట్లతో ఇప్పటి దాకా 493 పనులు పూర్తి అయ్యాయి.
- నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న 98 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచీ రూ. 2.44 కోట్లు సాయంగా అందించాం.
- నియోజకవర్గంలోని మొగరాల, పులివర్తివారిపల్లి, రామచంద్రాపురం, తొండవాడ ఎన్టీయార్ కాలనీల్లో రూ.12 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించాం. నెరబైలులో రూ. 2.20 కోట్లతో పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయించాం.

మలి ఏడాది లక్ష్యాలు

- చంద్రగిరి శివార్లలో గోవింద ధామం పేరిట ఆధునిక స్మశాన వాటిక ఏర్పాటు చేస్తున్నాం. ఉపాధి హామీ నిధులతో శ్మశానాలకు ప్రహరీలు నిర్మించి ఆక్రమణలు జరగకుండా చూస్తాం.
- దామలచెరువు నుంచీ పాకాలకు సప్లై ఛానెల్ నిర్మాణం పనులు 2026 చివరికి ప్రారంభిస్తాం.
- చంద్రగిరి, పాకాల, చిన్నగొట్టిగల్లు మండల కేంద్రాల్లో ఇండోర్ స్టేడియాలు నిర్మించాల్సి వుంది. వీటిని ఏడాదికి ఒకటి చొప్పున చేపట్టి పదవీ కాలం పూర్తయ్యే లోపు వాటి నిర్మాణం పూర్తి చేస్తాం. ● పాకాల మండలం పెద్ద చెరువుకు హంద్రీనీవా నీరు రప్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాం. అమోదం కోసం ప్రయత్నిస్తున్నాం.



పాకాల భారతంమిట్ట వద్ద వేసిన సీసీ రోడ్డు - పాకాల మండలం ఊట్లవారిపల్లి నుంచి సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయం వరకూ నిర్మాణంలో ఉన్న డబుల్ రోడ్డు


తొండవాడ ఎన్టీయార్ కాలనీలో కొత్తగా వేసిన సీసీ రోడ్లు


తొండవాడలో నిర్మించిన సబ్ స్టేషన్

ప్రతిపాదనలు

1. రాయలచెరువును రిజర్వాయర్‌గా మార్చేందుకు రూ. 150 కోట్లతో ప్రతిపాదనలు
2. తలకోన జలాలను సాగునీటికి మళ్లించేందుకు రూ. 27 కోట్లతో ప్రతిపాదనలు
3. ఐతేపల్లి - రంగంపేట మధ్య స్వర్ణముఖిపై రూ. 14.60 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం
4. వేదాంతపురం-రాయలచెరువు-పచ్చికాపల్లం రోడ్డులో స్వర్ణముఖిపై రూ. 23.55 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం
5. తిరుచానూరు నుంచి తనపల్లి-వెంకటాపురం-చల్లావారిపల్లి రోడ్డులో స్వర్ణముఖిపై రూ. 29.10 కోట్లతో రెండు హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణం
6. తిరుచానూరు-అప్పలాయగుంట-పూడి రోడ్డులో స్వర్ణముఖిపై రూ.19.90 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం.
7. నేంద్రగుంట-పెనుమూరు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 10 కోట్లతో ప్రతిపాదన
8. దామలచెరువు-మంగళంపేట-పులిచెర్ల మార్గంలో రూ. 16 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం
9. ఎర్రావారిపాలెం నుంచీ ఎల్లమంద క్రాస్ వరకు రూ. 44 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం.
10. చంద్రగిరి మూలపల్లి ఎస్టీ కాలనీ వద్ద భీమా నదిపై రూ. 1.50 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం.
11. కొంగరవారిపల్లి -మామిడిమాను గడ్డ మార్గంలో భీమా నదిపై రూ. 2.10 కోట్లతో కాజ్‌వే
12. చంద్రగిరి పీఎస్ రోడ్డు నుంచీ కొత్తపల్లి రోడ్డులో స్వర్ణముఖిపై రూ. 2.50 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం.

ఎన్నికల హామీలు... వాటి అమలు స్థితి

? ఎమ్మెల్యే గారూ..చంద్రగిరి పర్యాటక అభివృద్ధికి ఆలయాల ఆధారంగా చేస్తానన్న కృషి ఏ దశలో ఉంది?

ఎమ్మెల్యే: తలకోన ఆలయ అభివృద్ధికి టీటీడీ నుంచీ రూ. 18 కోట్లు మంజూరు చేయించా.. పాకాల సుబ్రమణ్యేశ్వరాలయ అభివృద్ధికి రూ. 2.80 కోట్లతో పనులు జరుగుతున్నాయి.

? మల్లవరం-పనబాకం నడుమ ఐటీ కంపెనీలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

ఎమ్మెల్యే: ఇప్పటికే ఆ ప్రాంతంలో 40 ఎకరాల అనువైన భూమిని గుర్తించాం. ఐటీ కంపెనీలను రప్పించేందుకు ప్రయత్నిస్తున్నా.

? వేదాంతపురం జంక్షన్ నుంచీ రాయలచెరువు వరకూ వంద అడుగుల రోడ్డు నిర్మిస్తామని ఎన్నికల ప్రచార సమయంలో మీరు చెప్పారు.

ఎమ్మెల్యే: మరిచిపోలేదు. వచ్చే ఏడాది ప్రతిపాదనలు పెట్టనున్నాం.

? పాకాల, దామలచెరువులకు బైపాస్ రోడ్లు నిర్మిస్తామని మీరు పలు సందర్భాల్లో హామీ ఇచ్చారు. ఏడాది అయింది.

ఎమ్మెల్యే: మొత్తం 16 కిలోమీటర్ల నిడివికి రూ. 150 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వం వద్ద పెండింగులో వున్నాయి. వెంటబడి సాధిస్తా.

? పాకాల ప్రభుత్వ ఆస్పత్రి 24 గంటలూ పనిచేసేలా స్థాయి పెంచుతామని చెప్పారు.

ఎమ్మెల్యే: దీనిపై ప్రతిపాదనలు పంపాం. మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లా.

? పాకాల రైల్వే జంక్షన్‌లో లోడింగ్, అన్ లోడింగ్, పార్శిల్ బుకింగ్ సదుపాయాలు పునరుద్ధరిస్తామని మీరు హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే: చిత్తూరు ఎంపీ ద్వారా కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాం.

? దామలచెరువులో మ్యాంగోనగర్ విడిగా ఏర్పాటు చేస్తామన్నారు.

ఎమ్మెల్యే: అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి పంపించాం.

? చిన్నగొట్టిగల్లులో ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయిస్తామని మీరు ఎన్నికల ప్రచార సమయంలో చెప్పారు.

ఎమ్మెల్యే: శ్రీవెంకటేశ్వర విజ్ఞాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నాం. ఇందుకు 15 ఎకరాలు గుర్తించాం.

? చిన్నగొట్టిగల్లు నుంచి ఎల్లమంద వరకూ డబుల్ రోడ్డు నిర్మిస్తామన్నారు.

ఎమ్మెల్యే: ప్రతిపాదనలు పంపించాం. ముందస్తుగా గ్రావెల్ పనులు చేయించాం.

? ఎర్రావారిపాలెంలో కోల్డ్ స్టోరేజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని, అర్లపెంట ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పారు.

ఎమ్మెల్యే: ప్రైవేటు రంగంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తే ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు అందించి కోల్డ్‌స్టోరేజ్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. ఇక అర్లపెంట ప్రాజెక్టు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం.

ఘనంగా ఎస్వీయూ ఆవిర్భావ దినోత్సవం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం(ఎస్వీయూ) లక్ష్యాలను నెరవేర్చడానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని వర్సిటీ వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు పిలుపునిచ్చారు. ఎస్వీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రాంగణంలోని గాంధీ, అంబేడ్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, నీలం సంజీవరెడ్డి, ఆచార్య గోవిందరాజులు విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం శ్రీనివాసా ఆడిటోరియంలో జరిగిన సభలో వీసీ అప్పారావు మాట్లాడుతూ.. వరల్డ్, ఆసియా ర్యాంకింగ్స్‌లో రాష్ట్రంలోనే ఎస్వీయూకు మొదటి స్థానం లభించిందన్నారు. క్వాంటం టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో వర్సిటీ ఎంతో ప్రగతి సాధించిందన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గొప్ప గుర్తింపును సంతరించుకుందన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారాన్ని అందిస్తూ ఉందన్నారు. క్రీడా, సాంస్కృతిక పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మిమిక్రీ విజయకుమార్ ప్రదర్శన అలరించింది. ఓ ఉద్యోగి అన్నమయ్య వేషధారణతో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జాయింట్ రిజిస్ట్రార్ చంద్రయ్య, నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గుర్రంకొండ శ్రీధర్, నెల్లూరు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.


టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న వీసీ అప్పారావు తదితరులు

అతిసారంతో వృద్ధురాలి మృతి

● గుత్తివారిపల్లెకు పరుగులు తీసిన ఆరోగ్య శాఖ అధికారులు


బాలాజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గ్రామస్తులు

రేణిగుంట సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): అతిసారంతో వృద్ధురాలు మృతి చెందింది.సమాచారం తెలుసుకున్న ఆరోగ్య శాఖ అధికారులు గుత్తివారిపల్లెకు పరుగులు తీశారు. మండలంలోని గుత్తివారిపల్లెలో ఉంటున్న బంధువుల ఇంటికి తిరుపతికి చెందిన సుభద్ర(75) వచ్చింది. ఆమెకు అతిసారం రావడంతో బంధువులు ఆమెను తిరుపతిలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్సలు ఫలించక ఆమె మంగళవారం మృతి చెందింది.సమాచారం అందుకున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే గుత్తివారిపల్లెకు చేరుకున్నారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 20 మందికి అతిసారం లక్షణాలు కనబడడంతో వెటనే సమీపంలోని బాలాజీ ఆస్పత్రికి తరలించారు. డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆస్పత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న గ్రామస్తులను పరామర్శించారు. అనంతరం గుత్తివారిపల్లికి చేరుకుని గ్రామస్తులందరికీ పరీక్షలు నిర్వహించారు. మరో 76 మందికి అతిసారం ఉన్నట్టు గుర్తించారు.


గుత్తివారిపల్లిలో బావిని పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి

ట్యాంక్ నీరు కలుషితం కావడంతోనే ..

గుత్తివారిపల్లికి సరఫరా అయ్యే తాగునీటి ట్యాంక్‌లో కప్పలు, పాములు మృతి చెందాయని, నెలలుగడుస్తున్నా ట్యాంకును శుభ్రం చేయకుండా సరఫరా చేస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. అయితే పారిశుధ్య అధికారులు మాత్రం ఇటీవల గ్రామంలో జరిగిన ఓ ఫంక్షన్‌లో చికెన్ తినడం వల్లే గ్రామస్తులకు అతిసారం వచ్చిందని అంటున్నారు. అయితే వైద్యాధికారులు ట్యాంకు నీటిని సేకరించి పరీక్షల నిమిత్తం తిరుపతికి తీసుకెళ్లారు. కాగా వారం రోజులుగా గుత్తివారిపల్లిలో అతిసారం ప్రబలుతున్నా హెల్త్ సూపర్‌వైజర్, ఏఎన్ఎంలు చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్తులు మండిపడ్డారు.

ఆర్టీసీలో పదోన్నతులు.. బదిలీలు

తిరుపతి(ఆర్టీసీ), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో పలువురు అధికారులకు పదోన్నతులు, బదిలీలు లభించాయి. శ్రీకాళహస్తి ఇన్‌చార్జ్ డీఎంగా ఉన్న టి.మునిచంద్రను తిరుమల డీఎంగా, మదనపల్లె ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్‌గా ఉన్న రేవతిని పదోన్నతిపై శ్రీకాళహస్తి డీఎంగా పంపారు. తిరుపతి డిపో ఎంఎఫ్ చాందినీని పదోన్నతిపై డీపీటీవో కార్యాలయం పర్సనల్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. పీలేరు ఇన్‌చార్జి డీఎం నిర్మలను తిరుపతి కార్గో ఏటీఎంగా.. మంగళండిపో ఎంఎఫ్ కళాను పదోన్నతిపై సూళ్లూరుపేట డీఎంగా.. కడప ఈడీ ఆఫీసులో ఎంఎఫ్‌గా ఉన్న సురేంద్రకుమార్‌ను పదోన్నతిపై తిరుపతి డీఎంగా.. డీపీటీవోలో ఎంఎఫ్ మహేంద్రను పదోన్నతిపై పుత్తూరు డీఎంగా.. గూడూరు డీఎంగా సి.హెచ్.లక్ష్మి నియమించి, ఇక్కడున్న వెంకటేశ్వర్లను నెల్లూరుకు పంపారు.

ఘాట్‌రోడ్డులో వన్యప్రాణి మృతి



తిరుమల, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): తిరుమల ఘాట్‌రోడ్డులో మంగళవారం పునుగుపిల్లి రూపంలో ఉన్న ఓ వన్యప్రాణి మృతి చెందింది. రెండవ ఘాట్‌రోడ్డులోని హరిణి ప్రాంతంలో వాహనాల కిందపడి ఈప్రాణి మృతిచెందడాన్ని కొందరు గుర్తించి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. వారు చేరుకునేలోపే ఈ ప్రాణి నుజ్జునుజ్జుగా మారి చనిపోయింది పునుగుపిల్లేనా లేక మరేదైనా వన్యప్రాణా అనేది గుర్తించడం కష్టంగా మారింది. చర్మం ఆధారంగా అది అరుదైన పునుగుపిల్లే అయిండచ్చని కొందరు భావిస్తున్నారు.

బల్లవోలు దిమ్మెలు, షట్టర్లు శిథిలం

● బాగుచేయాలంటున్న రైతులు

చిల్లకూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): చిల్లకూరు, కోట మండలాల్లోని పలు గ్రామాల మీదుగా ఉన్న బల్లవోలు డ్రైనేజీ కాలువ (ఫ్లడ్‌ఫ్లో కెనాల్) నీటిని ఏరూరు చెరువుకు మళ్లించేందుకు రామారెడ్డిపాళెం గ్రామ సమీపంలో బల్లవోలు డ్రైనేజీ స్కీంలో భాగంగా ఏర్పాటు చేసిన గేట్లు, సిమెంటు దిమ్మెలు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీనిపై చెరువు ఆయకట్టు రైతులు ఆందోళన చెందు తున్నారు. చిల్లకూరు మండలంలోని వేళ్లపాళెం, బల్లవోలు, రామారెడ్డిపాళెం, కోట మండలంలోని కర్లపూడి, నెల్లూరుపల్లి కొత్తపాళెం, విశ్వనాధపురం తదితర గ్రామాల మీదుగా ఉన్న బల్లవోలు డ్రైనేజీ కాలువ ద్వారా వర్షపునీరుతో పాటు, వరద నీరు ప్రవహించి సముద్రంలో కలిసిపోయేవి. దీంతో సుమారు 35 ఏళ్ల క్రితం బల్లవోలు డ్రైనేజీ పథకం ద్వారా మండలంలోని రామారెడ్డిపాళెం గ్రామ సమీపంలో క్రాస్ రెగ్యులేటర్‌లో భాగంగా ట్రిటల్ పద్ధతిలో గేట్లను ఏర్పాటు చేశారు. దీంతో బల్లవోలు డ్రైనేజీ కాలువ ద్వారా ప్రవహించే వర్షపునీరు, వరదనీటిని సమీపంలోని ఏరూరు చెరువుకు మళ్లించి నీటిని నిల్వ చేసేవారు. ఆ తరువాత అదనపునీటిని సముద్రంలోకి వదిలేవారు. ఏరూరు చెరువులో, కాలువలో నీరు నిల్వ చేరడం ద్వారా సుమారు 1700 ఎకరాల రొయ్యలసాగుకు, సుమారు 600 ఎకరాల వరిసాగు అవుతుంది. ప్రస్తుతం గేట్లు, సిమెంటు దిమ్మెలు దెబ్బతిని శిథిలావస్థకు చేరుకున్నారు. దీంతో ఎప్పుడు నీటి ప్రవాహానికి గేట్లు, సిమెంటు దిబ్బెలు పూర్తిగా దెబ్బతింటాయోనిని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ప్రభుత్వం స్పందించి బల్లవోలు డ్రైనేజీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన గేట్లును అభివృద్ధిపరచాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరుకున్న గేటు షటర్లు



శిథిలమవుతున్న సిమెంటు దిమ్మెలు

మహిళల అభ్యున్నతే చంద్రబాబు ధ్యేయం

● ఎమ్మెల్యే డాక్టర్ విజయశ్రీ

నాయుడుపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మహిళల అభ్యున్నతే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. నాయుడుపేట ఏఎంసీ ప్రాంగణంలో మంగళవారం సూపర్ సిక్స్ సూపర్ హిట్, స్త్రీశక్తి పథకంలో మహిళా సాధికారికత సభను మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ కుటుంబంలో స్త్రీఆర్థిక స్వేచ్ఛ ఎంతో అవసరమన్నారు. అందులో భాగంగా వారి కార్యకలాపాలకు ఆర్టీసీ బస్సుల రవాణాను చంద్రబాబు పూర్తిగా ఉచితం చేయడంతో స్త్రీశక్తి ద్వారా ఆయా కుటుంబాలు బాగుపడుతాయన్నారు. ఉచిత బస్సు ప్రయాణాలతో విద్యార్థినులు, దినసరి వ్యాపారులు, పేద బడుగు, బలహీన వర్గాల మహిళలు గ్రామాల నుంచి సమీప పట్టణాలకు వెళ్లి తమ కార్యకలాపాలను ఎంతో సంతోషంగా చేసుకోగలుగుతున్నారన్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మహిళలకు పొదుపు సంఘాల ద్వారా, బ్యాంక్ సబ్సిడీ రుణాలు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్‌రెడ్డి, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్‌లు ఉయ్యాల ప్రవీణ్, ఆకుతోట రమేష్, కట్టా రమణారెడ్డి, సంచి కృష్ణయ్య, కామిరెడ్డి అశోక్‌రెడ్డి, సన్నారెడ్డి చంద్రారెడ్డి, పసల గంగాప్రసాద్, షైలారి రాజశేఖర్, నానాబాల సుబ్బారావు, దార్ల రాజేంద్ర, విజయకుమార్ నాయుడు, వేలూరు మురళీకృష్ణారెడ్డి, దేవారెడ్డి నాగేంద్రరెడ్డి, చైతన్య కృష్ణారెడ్డి, దారా అంకయ్య తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయశ్రీ, నెలవల సుబ్రహ్మణ్యం తదితరులు

ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ.. నిందితుల అరెస్ట్



మాట్లాడుతున్న రూరల్ సీఐ కిషోర్‌బాబు

గూడూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల చోరీల కేసులకు సంబంధించి ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో రూరల్ సీఐ కిషోర్‌బాబు మాట్లాడారు. గూడూరు మండలం, బాలాయపల్లి, డక్కిలి, చిల్లకూరు తదితర పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని రాగి వైర్‌ను అపహరించుకు వెళ్లిన ఓజిలి మండలం ఆర్మేనిపాడు గ్రామానికి చెందిన చిన్నబ్బయ్య, పోలయ్యలను సోమవారం అరెస్టు చేశామన్నారు. వీరి నుంచి 135 కిలోల రాగి వైరును స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ మనోజ్‌కుమార్, సిబ్బంది బాలకృష్ణయ్య, శ్రీనివాసరావు, శ్రీనివాసులు, విష్ణుకుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానాలలో బోర్ల ఏర్పాటు

చిల్లకూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓడూరు, పున్నపువారిపాళెం గ్రామాలలోని శ్మశానాలలో మంగళవారం బోర్లు ఏర్పాటు చేసినట్లు టీడీపీ నేతలు గుండాల లీలావతి, కీరవాణి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో శ్మశానాలలో ఎవరైనా మృతిచెందిన సమయంలో స్థానికులు పలు కార్యక్రమాలు చేసేందుకు నీటి వసతి లేకపోవడంతో ఇబ్బందులు పడేవారన్నారు. ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, టీడీపీ సీనియర్ నాయకుడు తానంకి నానాజీల చొరవతో ఆయా గ్రామాల శ్మశానాలలో బోర్లు వేయించామన్నారు. నీరు పుష్కలంగా పడ్డాయని తెలియజేశారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో జిల్లా జట్టు ప్రతిభ



గెలుపొందిన ట్రోఫితో హాకీ క్రీడాకారులు

గూడూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో జిల్లా జట్టు విజయం సాధించినట్లు జట్టు కోచ్ దీపక్‌ఆకాశ్ మంగళవారం తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల తిరుపతిలో నిర్వహించిన అమరావతి హాకీ చాంపియన్స్ పోటీలలో జిల్లా జట్టు ప్రతిభచాటి విజేతగా నిలిచిందని తెలిపారు. దీంతో జట్టుకు సహకారం అందించిన స్థానిక పీఎంరావు, శ్రీలక్ష్మీలు జట్టు సభ్యులను అభినందించినట్లు వివరించారు.

అంబేడ్కర్ గురుకులానికి ఫ్యాన్ల వితరణ



ప్రిన్సిపాల్‌కు సీలింగ్ ఫ్యాన్‌లను పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు

వాకాడు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జన్మదినం మంగళవారం ఘనంగా నిర్వహించారు. జనసేన వాకాడు మండల అధ్యక్షుడు రౌతు శివకుమార్ ఆధ్వర్యంలో అక్కడి విద్యార్థుల కోసం పిన్సిపాల్ కిషోర్‌కు 8 ఫ్యాన్‌లను పంపిణీ చేశారు. కేక్ కట్‌చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పవన్ అభిమానులు రాహుల్, బాలు, మధు, రమణ, జగదీష్, అశోక్ తదితరులు ఉన్నారు.

ఘనంగా డీసీఎం జన్మదిన వేడుకలు



వెంకటగిరి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు పట్టణంలోని త్రిభువని సెంటరులో జనసేన నాయకులు, పవన్ కల్యాణ్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. జనసేన సీనియర్ నాయకులు తోట క్రిష్ణయ్య ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తిరుపాల్, రాజేష్, హరిప్రసాద్, నాగయ్య, సురేస్, అపర్ణ, రేవతి, కూటమి నాయకులు ఏఎంసీ చైర్మన్ పునుగోటి విశ్వనాథనాయుడు, బీరం రాజేశ్వరరావు, మంకు ఆనంద్, గల్లా శ్రీనివాసులు, సీఐ ఏవీవి రమణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అవార్డు గ్రహీతకు సన్మానం



లక్కా శ్రీనివాసులు, సంధ్యలను సన్మానిస్తున్న పద్మశాలీ ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకులు

వెంకటగిరి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : చేనేత రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకొన్న లక్కా శ్రీనివాసులును మంగళవారం పద్మశాలీ ఉద్యోగుల సంఘం కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అదేవిదంగా నీట్‌లో మంచి మంచిర్యాంక్ సాధించిన కుమారి ఆలూరు వెంకటసంధ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ ఉదోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామ నాగేశ్వరరావు, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి బడిమల సునీత, బడిమల కళాశాల ప్రిన్సిపాల్ బడిమల శేఖర్ బాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొత్తగుంటలో జనసేన రక్తదాన శిబిరం



రక్తదానం చేసిన యువకులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న జనసేన నాయకులు

చిట్టమూరు, సెప్టెబర్ 2(ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం కొత్తగుంటలో జనసేన నాయకులు రక్తదాన సిబిరం నిర్వహించారు. జనసేన నాయకులు, వాకాడు ఏఎంసీ డైరెక్టర్ బసవనూరు భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరం నిర్వహించారు. రెడ్ క్రాస్ సొసైటీ నెల్లూరు వారు రక్తం సేకరించారు. ఈ రక్తదాన శిబిరంలో 40 మంది రక్తదానం చేశారు. మొలకలపూడిలో ఉన్న మెహర్ నిర్భాగ్యుల అనాథశరణాలయంలో 50 మందికి బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన లీగల్ సెల్ కార్యదర్శి ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్‌రావు, గూడూరు నియోజకవర్గం పీవోసీమోహన్, గోను కాంతి కుమార్, రాజా, శంకర్, శేఖర్, శీను, యశ్వంత్, రాజేష్, గోపాల్, మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి ద్వారా పేదలకు ఆర్థికసాయం

గూడూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి ద్వారా ఆర్థికసాయం అందిస్తున్నామని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. శీలం కిరణ్‌కుమార్, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీం, ఇశ్రాయిల్‌కుమార్ పాల్గొన్నారు.

నేత్రదానం



రమాదేవి (ఫైల్‌ఫోటో)

సూళ్లూరుపేట, సెప్టెంబరు 2 (ఆంధ్ర జ్యోతి): సూళ్లూరు పేటలో ఆచార్య భరద్వాజ సేవాసంస్థ నిర్వహిస్తున్న నేత్రదానం 475కి చేరింది. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని సోనియాగాంధీ నగర్‌కు చెందిన పేరిం రమాదేవి (78) మరణాంతరం ఆమె నేత్రాలను చెన్నై శంకరనేత్రాలకు కుటుంబసభ్యులు దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య భరద్వాజ సేవాసంస్థ నిర్వాహకులు ఎంఎం చంద్రబాబు, ఆలపాటి అశోక్ కుమార్, సాయిరాం ఉన్నారు.

మొదలైన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం

చిట్టమూరు, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి) : చిట్టమూరు మండలం మల్లాంలో స్వయంభువు వల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 2 నుంచి 14వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగనున్నట్లు ఆలయ పాలక మండలి చెర్మన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం అంకురార్పణ, విఘ్నేశ్వర పూజతో ప్రారంభమైనట్లు తెలిపారు. భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి గ్యాస్‌స్టౌ వితరణ



కోట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని తిన్నెలపూడి పంచాయతీలో గల లక్ష్మక్కకండ్రిగ అంగన్వాడీ కేంద్రానికి మంగళవారం నవ్యాంధ్రప్రదేశ్, రజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనుపూరు జగదీష్ గ్యాస్ స్టౌను వితరణగా ఇచ్చారు. వర్కర్ పారిచర్ల సుజాత, ఈశ్వరమ్మ తదితరులు ఉన్నారు.

గణనాథుల గ్రామోత్సవం

కోట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం గణనాథుల గ్రామోత్సవం కోలాహలంగా సాగింది. కోటలోని శ్రీలక్ష్మమ్మకాలనీ, గూడలి, తదితర ప్రాంతాల నుంచి గణేష్ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి వాకాడు మండలం తూపిలిపాళెం సముద్రంలో నిమజ్జనం చేశారు.

పండ్లు, రొట్టెల పంపిణీ

కోట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కోటలో మంగళవారం ఉప ముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. క్రాస్‌రోడ్డులోని శ్రీలక్ష్మమ్మకాలనీలో సీనియర్ జనసేన నాయకులు అల్లం బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అలాగే కోట ప్రభుత్వ ఆస్పత్రిలో జనసేన నాయకులు బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.



శ్రీ లక్ష్మమ్మ కాలనీలో కేక్‌కట్‌చేసి సంబరాలు చేసుకుంటున్న జనసేన నాయకులు

ప్రజానాయకుడు పవన్‌కల్యాణ్



అన్నదానం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, జనసేన నాయకులు

గూడూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేసే ప్రజానాయకుడు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక టవర్‌క్లాక్ కేంద్రం వద్ద జనసేన పార్టీ నాయకుడు తీగల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్ పుట్టిరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎంగా పవన్‌కల్యాణ్ రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నారన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ప్రతి నియోజకవర్గంలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా సుమారు రూ.15 కోట్ల నిధులు విడుదల చేసి సీసీరోడ్లు, డ్రైనేజీ కాలువల అభివృద్ధికి చర్యలు చేపట్టారన్నారు. అనంతరం స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్, సాయికిరణ్, నాగార్జున, మనోజ్, విజయ్, మధు, వంశీ, నవీన్‌కుమార్, అనిల్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన అన్నదానం



బస్టాండు వద్ద అన్నదానం చేస్తున్న జనసేన నాయకులు

సూళ్లూరుపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం జనసేన పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. జనసేన నాయకులు ఆవుల రమణ, మాబాషా ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద కేక్‌కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు హరిబాబు, తేజ, కోటి, దాసు, రేవంత్, నాగరాజు, పద్మజ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ జాతరకు చెట్ల కొమ్మల తొలగింపు



చెట్లు కొడుతున్న విద్యుత్ శాఖ సిబ్బంది

వెంకటగిరిటౌన్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఈ నెల 10, 11వ తేదీల్లో పోలేరమ్మ జాతర సందర్భంగా పట్టణంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చెట్ల కొమ్మలను విద్యుత్ సిబ్బంది మంగళవారం తొలగించారు. పట్టణంలోని రాజా వీధి, కాశీపేట, తూర్పువీధి, దక్షిణవీధి, ఉత్తరుపు వీధి, టీచర్స్‌కాలనీ, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో చెట్లు కొమ్మలను తొలగించారు. జాతరలో ఎటువంటి అసొకర్యాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని డీఈఈ శీనయ్య తెలిపారు. అయితే విద్యుత్ శాఖ సిబ్బంది అత్యుత్సాహంతో పట్టణంలోని పెద్ద పెద్ద వృక్షాలను సైతం తొలగిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇందుకోసం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా ఆపేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి అవసరమైన మేరకే చెట్లు నరకాలని కోరుతున్నారు.

అర్హులకు పింఛన్లు రద్దుకావు

● మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



మాట్లాడుతున్న మాజీ ఎంపీ నెలవల

పెళ్లకూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : అర్హులెవరికీ పింఛన్లు రద్దుకావని టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం తెలిపారు. మంగళవారం మండలంలోని నెలబల్లిలో విలేకర్లతో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట తప్పకుండా ఒకేసారి పింఛన్ల పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి మాట నిలబెట్టుకున్నారన్నారు. పింఛన్లు తొలగి స్తున్నట్లు వైసీపీ తప్పుడు ప్రచారాలు మాను కోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి సుధాకర్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, స్వర్ణముఖినది ఆనకట్ట ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ధామెర ప్రసాద్‌నాయుడు, నాయకులు నేలవల్లి సిద్ధులయ్యానాయుడు, మదన మోహన్ నాయుడు, చంద్ర, పరుశురాం ఉన్నారు.

చెత్త నుంచి సంపద రాబట్టండి



సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారిణి వాణిరెడ్డి

డక్కిలి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంటు కేంద్రాల ద్వారా కంపోస్టు ఎరువులను ఉత్పత్తి చేసి పంచాయితీలను ఆదాయాల బాట పట్టించాలని గూడూరు డివిజన్ పంచాయతీల విస్తరణ అధికారిణి వాణి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లింగసముద్రం గ్రామంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంటు కేద్రంలో తయారైన వర్మీకంపోస్ట్ ఎరువులను రైతులకు విక్రయించారు. ఈ సంద్భంగా ఆమె మాట్లాడుతూ చెత్త నుంచి సంపద సృష్టించి వచ్చే ఆ నిధులతో పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఇన్‌చార్జీ ఎండీవో అనురాధ, యువో పీఆర్‌డీ నర్సింహులు, పంచాయితీ కార్యదర్శి సీహెచ్ వినోద్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైఎస్‌కు ఘన నివాళి

వెంకటగిరిటౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): దివంతగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని వెంకటగిరి వైసీపీ సమన్వయ కర్త నేదరుమల్లి రాంకుమార్ రెడ్డి మంగళవారం ఆయన నివాసంలో నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, రాష్ట్ర పద్మశాలీ మాజీ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావ పాల్గొన్నారు.

డక్కిలి: డక్కిలిలోని వైస్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, గేయదార సృష్టికర్త డాక్టర్ విబి సాయియికృష్ణ యాచేంద్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నాయుడుపేట టౌన్: నాయుడుపేట ఆర్టీసీ కూడలి ప్రాంతంలో వైఎస్ఆర్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పూలమాల వేసి నివాళులర్పించారు.అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ కటకం దీపిక, ఎంపీపీ ధనలక్ష్మి, తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, కటకం జయరామ్ పాల్గొన్నారు.



వైఎస్‌కు నివాళులర్పిస్తున్న నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సంజీవయ్య, సాయికృష్ణ యాచేంద్ర

ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ అన్యాయం

సూళ్లూరుపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేయడం అన్యాయమని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ నియోజకవర్గ సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వాలు నిర్వీర్యం చేసి ప్రైవేటీకరణ చేయడం వల్ల సామాన్య ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రైవేట్ రంగ సంస్థల్లోనూ రిజర్వేషన్ల కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు శ్రీని వాసులు, అధ్యక్షుడు రమణయ్య, కార్యదర్శి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీగణపతి హోమపూజలు



గూడూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక ముత్యాలపేటలో వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణేశుని ప్రతిమ వద్ద మంగళవారం విజయదుర్గాదేవి ఉప పీఠాధిపతి కోట సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో లక్ష్మీగణపతి హోమపూజలు నిర్వహించారు. వినాయకస్వామిని ప్రత్యేకంగా అలంకరించి శాస్త్రోక్తతంగా హోమపూజలు జరిపారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

రెండు ట్రాక్టర్ల సీజ్

కోట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని విద్యానగర్, కోట ప్రాంతాలలో లైసెన్స్‌లు లేకుండా తిరుగుతున్న రెండు ట్రాక్టర్లను రవాణా అధికారి ప్రభాకర్ మంగళవారం సీజ్‌చేశారు. వాటిని కోట పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు నిబంధనలు పాటించాలని కోరారు.

ప్రజా శ్రేయస్సే పవన్ కల్యాణ్ ధ్యేయం

● జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉయ్యాల ప్రవీణ్



కేక్ కట్ చేసి అన్నదానం చేస్తున్న ఉయ్యాల ప్రవీణ్, అట్ల కృష్ణారావు

నాయుడుపేట, సెప్టెంబరు 2 : ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా పవన్ కల్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారని సూళ్లూరుపేట జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి, ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. మంగళవారం పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన నాయకులు అట్ల కృష్ణారావు, ఎన్డీఏ నాయకులు, అభిమానులతో కలసి గ్రామదేవత పోలేరమ్మ గుడివద్ద ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలను పంపిణీ చేశారు. జువ్వలపాళెంలో కేక్ కట్‌చేసి అందరికి పంపిణీ చేశారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఆ తర్వాత బీడీకాలనీలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కేశవరెడ్డి, గిండి సతీష్, బాలుశెట్టి, శేఖర్, టీడీపీ నాయకులు నానాబాల సుబ్బారావు, బిరదవాడ నారాయణ, మల్లాం రవి, బీజేపీ నాయకులు కొప్పోలు సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

అవనాక్షమ్మకు బంగారు ముక్కు పుడక విరాళం





నారాయణవనం, సెప్టెంబర్ 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న అమ్మాయక్షి(అవనాక్షి) అమ్మవారికి డిప్యూటీ ఈవో నాగరత్న దంపతులు సొంతనిధులతో బంగారు ముక్కుపుడకను విరాళంగా అందజేశారు. మంగళవారం నాగరత్న దంపతుల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రూ.79 వేల బంగారు ముక్కు పుడకను అవనాక్షి అమ్మవారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



ఎరువులను తనిఖీ చేస్తున్న అధికారులు

వరదయ్యపాళెం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే దుకాణాల లైసెన్స్‌ను రద్దు చేస్తామని విజిలెన్స్ ఏవో రామాంజనేయరెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. రికార్డులు సరిగా లేని రూ.11,69,893 విలువైన ఎరువుల విక్రయాలను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ... ఎరువుల విక్రయాలకు సంబంధించిన రికార్డులు సరిగా నిర్వహించకపోయినా, పక్క రాష్ట్రాలకు ఎగుమతి చేసినా, ఏదైనా కంపెనీలకు విక్రయించినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని, ఎంఆర్‌పీకే విక్రయించాలని, అనుమతి ఉన్న కంపెనీల ఎరువులనే విక్రయించాలని ఆదేశించారు. దుకాణాదారులు ప్రతిరోజు ధరల పట్టికలో వివరాలు పొందుపరచాలని తెలిపారు. విజిలెన్స్ ఎస్‌ఐ రామకృష్ణ, ఏవో గౌరి పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం



రక్తదానం శిబిరం వద్ద ఎమ్మెల్యే సుధీర్

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): రక్తదానంతో ప్రాణదానం చేయవచ్చని ఎమ్మెల్యే సుధీర్ అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని జనసేన జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన రక్తదాతలను అభినందించారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

శెట్టిపల్లి భూ సమస్య పరిష్కరించండి

● కలెక్టర్‌కు అఖిలపక్ష నేతల వినతి

తిరుపతి(కలెక్టరేట్), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): శెట్టిపల్లి భూసమస్యను పరిష్కరించాలని, ఈ నెల 4న జరిగే మంత్రివర్గ సమావేశంలో పరిష్కారం చూపకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని అఖిలపక్ష రాజకీయ పార్టీ నేతలు హెచ్చరించారు. శెట్టిపల్లి భూసమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌కు మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బులు వెచ్చించి కొనుగోలుచేసిన వారికి రెండు సెంట్ల స్థలాన్ని, రైతులకు ప్లాట్ల రూపంలో వారి వాటా మేరకు ఇచ్చి ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ... శెట్టిపల్లి భూములపై ప్రభుత్వానికి నివేదిక పంపించామని, త్వరలో సమస్యను పరిష్కరిస్తామని అఖిలపక్ష నేతలకు హామీ ఇచ్చారు.

పుత్తూరు వార్తలు

గ్రానైట్ క్వారీ లైసెన్సును రద్దు చేయండి



ధర్నా చేస్తున్న కృష్ణసముద్రంవాసులు

పుత్తూరు, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): తమ గ్రామ సమీపంలో ఉన్న గ్రానైట్ క్వారీ లైసెన్స్ రద్దు చేయాలని కృష్ణసముద్రంవాసులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి దాసరి జనార్దన్ మాట్లాడుతూ.. క్వారీలో జరిపే పేలుళ్లతో ఇళ్లు, పశువులు, ప్రజలపై బండ రాళ్లు పడుతున్నాయని తెలిపారు. రాచపాళెం వద్ద రాయి పడి చిన్నారి తృటిలో ప్రాణాపాయం తప్పిందని గుర్తు చేశారు. గ్రామం సమీపంలోనే ఉపాధి పథక పనులను కూలీలు చేస్తుంటారని తెలిపారు. క్వారీ వద్దని పంచాయతీ తీర్మానం చేసినా రెవెన్యూ, మైనింగ్ అధికారులు అనుమతులు ఇచ్చారన్నారు. గ్రానైట్ క్వారీ లైసెన్సును రద్దు రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. తర్వాత తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రాన్ని అందించారు. వామపక్ష నాయకులు మహేష్, వెంకటేశ్, సర్పంచ్ కమలమ్మ, మాజీ సర్పంచ్ బాబు, రవిబాబు, సురేష్‌బాబు పాల్గొన్నారు.

అవసరం మేరకే ఎరువుల వినియోగం



చింతకాలువలో వరిలో తెగుళ్లపై సూచనలిస్తున్న అధికారులు

వడమాలపేట, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): రైతులు భూసార పరీక్షలు చేసుకొని అధికారుల సూచనలతో సమతుల్యా ఎరువులను వినియోగిస్తే ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని సైంటిస్ట్ రామకృష్ణారావు చెప్పారు. మండలంలోని పత్తిపుత్తూరు, చింత కాల్వ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, జిల్లా ఏరువాక కేంద్రం అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ పత్తిపుత్తూరు, చింతకాల్వల్లో వరి సాగు చేస్తున్న రైతులు మోతాదుకు మించి ఎకరానికి 5 కిలోలు కాకుండా 300 కిలోలు వేయడంతో పురుగులు, తెగుళ్ల ఆశించి దిగుబడి గణనీయంగా తగ్గిపోయిందన్నారు. వరిని ఆశించే కాండం తొలిచే పురుగు, ఆకుముడత, అగ్గితెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. రసాయనాలకు ప్రత్యామ్నా యంగా జీవ, పచ్చిరొట్ట ఎరువులను వినియో గించాలన్నారు. ఇక రసాయన పురుగు మందులకు ప్రత్యామ్నాయంగా జీవ సంబంధమైన మందులు పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. పుత్తూరు సహాయ వ్యవసాయ సంచాలకురాలు లక్ష్మీదేవి మాట్లాడుతూ... రబీ సీజన్లో సాగు చేయాల్సిన పంటలు, విధానం, ఆధునిక పంటలపై అవగాహన కల్పించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ మరియు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను ఏవో విజయ్‌కుమార్ వివరించారు.

రేపు గొల్లపల్లిలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

పుత్తూరు, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొల్లపల్లి పీహెచ్‌సీలో ఈనెల 4న గురువారం ఉదయం 10 గంటలకు పింక్ బస్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం జరుగుతుందని వైద్యాధికారి ప్రవీణ్ తెలిపారు. స్విమ్స్ వైద్యుల ఆధ్వర్యంలో జరిగే ఈ క్యాంపునకు వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకురావాలని కోరారు. మహిళలకు రొమ్ము, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ స్క్రీనింగ్‌తో పాటు బీపీ, మధుమేహం పరీక్షలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు.

యాదవ మహాసభ అధ్యక్షుడిగా చిరంజీవి



పుత్తూరు టౌన్, సెప్టెంబర్ 2(ఆంధ్రజ్యోతి): తెలుగు యాదవ మహాసభ నగరి నియోజకవర్గ అధ్యక్షుడిగా మున్సిపాలిటీ పరిధిలోని చిన్నబ్బనాయుడు కండ్రిగకు చెందిన ఎన్.చిరంజీవి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కోన గురవయ్య నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ... నియోజకవర్గ పరిధిలోని యాదవులను సంఘటితం చేయడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కోన గురవయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీకాళహస్తి సత్యవేడు

నిత్యాన్నదాన పథకానికి విరాళం

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయ నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన ఇందిర రూ.50వేలు విరాళంగా ఇచ్చారు. ఆలయ అధికారులు చెక్కు స్వీకరించి దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఆమెకు స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శన ఏర్పాట్లు చేశారు. వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా: ఎమ్మెల్యే సుధీర్



మురుగునీటి కాలువ నిర్మాణానికి భూమి పూజలో ఎమ్మెల్యే తదితరులు

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి పట్టణంలో అభివృద్ధి పరుగులు తీస్తోందని ఎమ్మెల్యే సుధీర్ అన్నారు. సోమవారం పట్టణంలోని బృందమ్మ కాలనీలో రూ.16లక్షలతో, ప్రాజెక్టు వీధిలో రూ.46 లక్షలతో మురుగునీటి కాలువల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి శరవేగంగా జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా బృందమ్మకాలనీ, ప్రాజెక్టు వీధుల్లో మురుగునీటి కాలువల నిర్మాణానికి ప్రజలు కోరడంతో నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరి స్తామన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, నాయకులు మునిరాజాయాదవ్, ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.

హోంమంత్రి అనితను కలిసిన సత్యవేడు టీడీపీ నేతలు



పిచ్చాటూరు, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను మంగళవారం సత్యవేడు నియోజకవర్గ టీడీపీ నేతలు విజయవాడలోని మంత్రి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. సత్యవేడు నియోజకవర్గంలో అభివృద్ధితో పాటు రాజకీయ అనైక్యత, పరిణామాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతి పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు సతీష్ నాయుడు, పార్టీ వాణిజ్య విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పద్మనాభరాజు, నాయకులు మునస్వామి యాదవ్, బాలరాజు, ప్రకాష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయానికి బంగారు తాపడం నాగపడగల వితరణ



బంగారు తాపడం నాగపడగలతో దాతలు, ఈవో, కోలా ఆనంద్ తదితరులు

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయానికి మంగళవారం విజయవాడకు చెందిన పల్లార రాజు రాగిరేకుపై బంగారు తాపడం చేసిన రూ.1.22లక్షలు విలువైన నాగ పడగలను, అదే విధంగా ద్రాక్షారామానికి చెందిన పూర్ణచంద్రరావు రూ.1.22 లక్షల విలువైన నాగపడగలను వితరణ చేశారు. వీటిని ఆలయ ఈవో బాపిరెడ్డికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌తో కలిసి అందజేశారు. ఈవో వారికి కృతజ్ఞతలు తెలిపి అంతరాలయ దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఘనంగా ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు







రాయపేడు పాఠశాలలో విద్యార్థులకు ఐడీకార్డుల పంపిణీ - బీఎన్‌కండ్రిగ, పిచ్చాటూరుల్లో అన్నదానం

కేవీబీపురం, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలను జనసేన మండల ఉపాధ్యక్షుడు మోహన్ రాయల్, సాయికన్నయ్య, మాధవ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపేడు పాఠశాలలోని 65మంది విద్యార్థులకు మిత్ర స్టూడియో ఆధ్వర్యంలో ఐడీకార్డులు, విద్యాసామగ్రిని వితరణ చేశారు. అలాగే అంజూరుపాళెం, అంజూరు, గుంటిపేడు, సూరమాలల్లో కేక్‌లు కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. కేవీబీపురం గిరిజనకాలనీలో సాయికన్నయ్య ఆధ్వర్యంలో గిరిజన కుటుంబాలకు కూరగాయలు, నిత్యావసరాలను పంపిణీ చేశారు. రాయపేడు సర్పంచ్ బాలాజీ, మాజీ ఎంపీపీ మణి, హెచ్ఎం మధు, లక్ష్మీప్రసన్న, తుకారాం, రఘుతో తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బస్‌షెల్టర్ సమీపంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన మండల అధ్యక్షుడు బాషా రాయల్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచి పెట్టారు. అన్నదానం చేశారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి లావణ్యకుమార్, నాయకులు థామస్, హరిప్రసాద్, ఢిల్లీబాబు, హరిబాబు, వేలు, కృష్ణ, సతీష్, శ్రీను, కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడు (ఆంధ్రజ్యోతి): పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను మండలంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రామిశెట్టి కిరణ్‌రాయల్ ఆధ్వర్యంలో వికృతమాలలోని అభయ క్షేత్రం అనాథాశ్ర మంలో నిర్వహించారు. స్వేచ్ఛ ఫౌండేషన్ ఫౌండర్ వంశీ ఆధ్వర్యంలో సదాశివపురంలోని పాఠశాలలో విద్యార్థులకు నోటుపుస్తకాలను వితరణ చేశారు.

శ్రీకాళహస్తి (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి, నాయకుడు గరికపాటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చండీ హో మం నిర్వహించారు. మహేష్, విజయ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు (ఆంధ్రజ్యోతి): పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను సత్యవేడులో మంగళవారం జనసేన నాయకుడు బాల మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా సంయుక్త కార్యదర్శి తడ శ్రీనివాసులు, పసుపులేటి విజయకుమార్, కేసీసీ సత్య రాయల్, బి.రాజేష్, శ్రీనివాసులు, ఎల్.కె.రాజేష్, టీడీపీ నాయకులు చికెన్ చిన్న, జడేరి బాబు, ధనశేఖర్, కోనయ్య, పలువురు జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

వరదయ్యపాళెం (ఆంధ్రజ్యోతి): జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ జన్మదిన వేడుకలను వరదయ్యపాళెంలో ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద బాణసంచా పేల్చి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తడ శ్రీనివాసులు, నాయకులు జానకిరామయ్య, వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, శ్రీధర్, దొడ్డి శేఖర్, ఆర్‌కే శీను, కేటీజీ గురుదేవ్, రెడ్డి శేఖర్, ఢిల్లీ రాయల్, శిరీష, సాగర్, చిరంజీవి, నిరంజన్, సాయి, రాజేష్, ఉదయ్, సిద్దులయ్య తదితరులు పాల్గొన్నారు.



పిచ్చాటూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

పిచ్చాటూరు (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో డిప్యూటీ సీఎం పవన్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అన్నదానం చేశారు. ఆ పార్టీ శ్రేణులు నిర్వహించారు. సత్యవేడు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి కొప్పుల లావణ్యకుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, వాసురెడ్డి, జన సైనికులు దేవారెడ్డి, ప్రేమ్‌బాబు, సుగంధర్, బీజేపీ నాయకుడు హెన్రీ తదితరులు పాల్గొన్నారు.



ఆలయం వద్ద ఐఏఎస్ అధికారులు కార్తికేయ, రోణంకి గోపాలకృష్ణ తదితరులు

ముక్కంటి సేవలో ప్రముఖులు



శ్రీకాళహస్తి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుడిని మంగళ వారం పలువురు ప్రముఖులు వేర్వేరు సమయాల్లో దర్శించుకున్నారు. కేరళ హైకోర్టు జడ్జి జస్టిస్ హరిశంకర్ వి.మేనన్, నెల్లూరు జేసీ కార్తికేయ, ప్రకాశం జేసీ రోణంగి గోపాలకృష్ణ కుటుంబ సమేతంగా దర్శించుకున్న వారిలో ఉన్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామిఅమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

ట్రాన్స్‌కో ఏఈగా వాసుదేవయ్య

సత్యవేడు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సత్యవేడు ట్రాన్స్‌కో ఏఈగా వి.వాసుదేవయ్య మంగళవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఏడాది కాలంగా సత్యవేడు ట్రాన్స్‌కో ఏఈ పోస్టు ఖాళీగా ఉండడంతో ఏర్పేడు ఏఈగా పని చేస్తున్న వాసుదేవయ్యను ఇక్కడికి బదిలీ చేశారు.

నోటిఫికేషన్‌ను రద్దు చేయండి

తిరుపతి(కల్చరల్), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానంలో కాంట్రాక్టు పద్ధతిలో డిప్యూటీ ఈవో పోస్టులను భర్తీ చేయడానికి గత నెల 23వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని టీటీడీ ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఈవో శ్యామలరావుకు వినతి పత్రం అందించారు. పదోన్నతులు కల్పించి కాంట్రాక్టు పద్ధతిలో పోస్టుల భర్తీ నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరారు.

భారతీయ జ్ఞాన పరంపరను కొనసాగించాలి

● సంస్కృత వర్సిటీ అంతర్జాతీయ సదస్సులో వక్తలు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): భారతీయ జ్ఞాన పరంపరను కొనసాగించడానికి సంస్కృత పండితులు కృషి చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. జాతీయ సంస్కృత యూనివర్సిటీలో విద్యా వ్యవస్థ - సాంకేతికత అంశంపై చేపట్టిన మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు మంగళవారం ప్రారంభమైంది. ఇందులో సంస్కృత వర్సిటీ వీసీ ప్రొఫెసర్ కృష్ణమూర్తి, వేద వర్సిటీ వీసీ ప్రొఫెసర్ రాణిసదాశివమూర్తి, అమెరికా, ఇంగ్లాండ్, నేపాల్ ప్రతినిధులు కృష్ణకీర్తిప్రభు, లూసిగెస్ట్, టికరాం నౌపానె తదితరులు పాల్గొని మాట్లాడారు. విద్యా వ్యవస్థలో సాంకేతిక వినియోగం పెరగాలన్నారు. తద్వారా సంస్కృత భాష సాహిత్య వ్యాప్తికి కృషి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటనారాయణరావు, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ రాధా గోవింద త్రిపాఠి, అధ్యాపకులు, విద్యార్థులు, వివిధ ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆవిష్కాంధ్రపై అవగాహన



మాట్లాడుతున్న అధ్యాపకులు

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్‌పీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఆవిష్కాంధ్ర కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగరాజు నాయుడు మాట్లాడుతూ... విద్యార్థులు సృజనాత్మకతను పెంచుకుని ఆవిష్కర్తగా వెలుగులోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ నరసింహవర్మ, అధ్యాపకుడు బాపనయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యలను పెండింగ్‌లో ఉంచొద్దు: ఆర్డీవో



రికార్డుల పరిశీలనలో ఆర్డీవో

కేవీబీపురం, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి అధికారులకు ఆదేశించారు. మంగళవారం మండల తహసీల్దారు కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కోటమంగాపురంలో సర్వే నెం.150లో ఉన్న 14 ఎకరాల భూ సమస్యను ఆర్డీవో పరిశీలించారు. ఇలాంటి సమస్యలను కుటుంబీకులను పిలిపించి ఇరువర్గాలతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. భూ సమస్య ఉన్న రైతు ఢిల్లీబాబును ఆర్‌వోఆర్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తహసీల్దారు రోశయ్య, ఆర్‌ఐలు శ్రీనివాసులు, కరుణాకర్ సర్వేయర్ చంద్రశేఖర్, వీఆర్వో మునిభాస్కర్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీలోనే కాన్పులు జరగాలి

బుచ్చినాయుడుకండ్రిగ, సెప్టెంబర్ 2 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు జరిగేటట్లు చూడాలని వైద్యాధికారి మురళీధర్‌రెడ్డి తెలిపారు. బీఎన్‌కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గర్భిణులను 2 వారాల్లో నమోదు చేసుకుని వారికి ధనుర్వాతం టీకా, ఐరన్, కాల్షియం మాత్రలతో పాటుగా అంగనవాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని సకాలంలో అందే విధంగా చూడాలన్నారు. ప్రతి నెలా 9, 10 తేదీల్లో ఆస్పత్రిలో జరిగే శిబిరాలకు గర్భిణులను తీసుకువచ్చి అన్ని పరీక్షలు చేయించాలన్నారు. చిన్న పిల్లలకు ఐరన్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య అధికారి వెంకటేశ్వర్లు, నోడల్ అధికారి జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

రైలు ప్రయాణికుడి మృతి

రేణిగుంట సెప్టెంబర్ 2(ఆంధ్రజ్యోతి): రైల్లో ప్రయాణికుడు మృతి చెందాడు. మంగళవారం ఉదయం రేణిగుంట రైల్వేస్టేషన్‌లో ఈ ఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు... మహారాష్ట్ర కళ్యాణ్ జిల్లా తానాకు చెందిన సోహైబ్ (60)కు చెయ్యి విరగడంతో పుత్తూరుకు వెళ్లి కట్టు కట్టించుకున్నాడు. తిరుగు ప్రయాణంలో రేణిగుంట రైల్వేస్టేషన్‌కు రాగా కాలకృత్యానికి వెళ్లి కాలు జారి కింద పడి స్పృహ కోల్పోయాడు. గమనించిన స్థానికులు ఆయన్ను పట్టణంలో ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లాగా ఆయన మృతి చెందినట్టు వైద్య సిబ్బంది ధృవీకరించారు. సమాచారం అందుకున్న రైల్వేస్టేషన్ జీఆర్పీ పోలీసులకు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని రుయా ఆస్పత్రికి తరలించారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME

I, N.PALANIAPPAN alias N. PALANIYAPPAN, S/o NAGAPPAN KARUPPAN CHETTIAR, residing at 2-312/11, J1, Sri Sai Enclave Apartment, Kongareddypalli, Chittoor-517001, AP. Hereby declare that I have changed my name from N.PALANIAPPAN alias N.PALANIYAPPAN to PAZHANIYAPPAN NAGAPPAN.

AJT - 4667

CHANGE OF NAME & D.O.B

I, K. AMMANI W/o K. DORASWAMY REDDY, R/at Kondakinda Palli, Vedurukuppam (M), Tirumalaiah Palli, AP, declare that my name has been mentioned as Kamasani Ammanamma in my son's HDFC Life Insurance Policy No. 25611268, whereas my correct name is K. AMMANI. My correct date of birth is 01-01-1967 (Instead of 10-01-1965). K.AMMANI and KAMMASANI AMMANAMMA both names are one person Hereafter, I shall be known as K. AMMANI for all purposes.

AJT -1590

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.

AJA- 246584

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మిందబడిన /క్లెయిమ్స్‌కు, దట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి